




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 273 | ది. 8-1-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 273 | Date : 8-1-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# రాష్ట్ర జీవనాడి పోలవరం కలను సాకారం చేస్తున్నాం

- వృధా జలాలను సద్వినియోగం చేసుకుందాం... అభివృద్ధి చెందుదాం
- నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ది
- పోలవరం కుడి కాల్వ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు నీరు
- ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో రాజకీయం సిగ్గు చేటు
- రాయలసీమ రిజర్వాయర్లన్నింటినీ నీళ్లతో నింపిన చరిత్ర మాది
- అనుమతుల్లేకుండా ఆరంభించారు... అడ్డగోలుగా దోచేశారు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు
- పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం
- ప్రాజెక్టు నిర్మాణంపై పూర్తిస్థాయిలో సమీక్షించిన ముఖ్యమంత్రి





**అమరావతి,జనవరి 7 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతానికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదని... ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి నెర్వ్ సెంటర్ లాంటిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ మొత్తం పర్యటించారు.. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న టన్నెళ్లను.. డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు సైటులో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయోననే అంశాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించిన అనంతరం ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వివిధ సూచనలు చేశారు. అనుకున్న సమయానికంటే ముందుగానే పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సీఎం చంద్రబాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తై ఉంటే... రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది. ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఆరేడేళ్లు జాప్యం అయింది. జాప్యం కావడం వల్ల ఖర్చులు పెరిగాయి. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది. ఎంబాంక్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించాం. ఇక పోలవరం ప్రాజెక్టులో ప్రధాన పనులను అన్నింటినీ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకువస్తాం. వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పునరావాస పనులకు యాక్షన్ ప్లాన్...** "పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని... దానికి అనుగుణంగా పనులు చేపడతారు. పునరావాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించాం. పోలవరం ప్రాజెక్టు కేంద్రంగా అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబోతున్నాం. పోలవరం కుడి, ఎడమ కాలువలు... టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం. ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ వరకు పోలవరం నీళ్లను తీస్తుళ్తాం. విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం. అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం. ఇక పోలవరం కుడి కాల్వ ద్వారా గోదావరి జలాలను కొల్లేరు వరకు తీస్తుళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 2 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం 72 శాతం పనులు పూర్తి చేసింది. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం గోదావరిలో ముంచేసింది... నిద్రలేని రాత్రులు గడిపా. అంతగా పోలవరం ప్రాజెక్టు నా మనస్సుకు దగ్గరగా ఉంది. పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేశారు. పట్టిసీమ లేకుంటే రాయలసీమకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. నాటి ప్రభుత్వంలో పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేయగలిగాం. కృష్ణా డెల్టాకు నీరు అందించగలిగాం. గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లాం. అక్కడ నీటిని పొదుపు చేసి సీమకు కృష్ణా జలాలు వెళ్లేలా చేశాం. దీని వల్ల రాయలసీమకు నీటిని తరలించడం సాధ్యమైంది. రాయలసీమలో రిజర్వాయర్లు అన్నింటినీ నింపాం. ఉద్యాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం పూర్తి కావాలి... నదులు అనుసంధానం చేయాలి... కరువు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి... ఇది నా కల."అని సీఎం వివరించారు.

**ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు తగదు..** "2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ. 65 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వైసీపీ కేవలం రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టింది. రాయల సీమలో 2014-19 మధ్య కాలంలో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వాళ్లు కేవలం రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా నేను పర్యటనలు చేస్తుంటే... నన్ను నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది.

# తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు..

## -ఆ నీళ్లు వాడుకుంటే తప్పేంటి?: మంత్రి లోకేశ్



**విశాఖపట్నం,జనవరి 7 (వార్తాప్రభ) :** సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీస్తుళ్తే తప్పేంటన్న లోకేశ్ - మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు, చెన్నైకు ఇవ్వొచన్న మంత్రి లోకేశ్ పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని మంత్రి లోకేశ్ అన్నారు. తక్కువ ధరకు భూములు ఇస్తుండటం వల్లే పెద్ద కంపెనీలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. సాక్షి పత్రిక ప్రచురించిన కథనంపై పరువునష్టం దావా వేసిన కేసులో విశాఖ వెళ్లిన లోకేశ్ మీడియాతో మాట్లాడారు. యువతకు ఉద్యోగ కల్పన తమ ధ్యేయమని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేకపోయిందని లోకేశ్ అన్నారు. అలాగే ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. "

**అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి..** అందుకే భూసేకరణ చేస్తున్నాం. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి, మన యువతకు ఉద్యోగాలు రావాలి. ఆర్థిక రాజధాని విశాఖే. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం" అని లోకేశ్ స్పష్టం చేశారు.

**ఆ నీటిని రాయలసీమకు తీస్తుళ్తే తప్పేంటి :** "సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీస్తుళ్తే తప్పేంటి? తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు, చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు. "ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సమయం పడుతుంది.

# భూ మాతను రక్షించుకుంటూ రైతుల ఆదాయం పెంచాలి

- ఉద్యాన సాగులో వైవిధ్యరౌ భూమికి రక్షణ కవచం లాంటిది
- విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం
- అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో చర్చించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్



**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. బుధవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను పోత్సహించాలి. సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది. జీవవైవిధ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జికూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT NANDIGAMA**

I.A.No. /2025 In I.A. No. 578/2024 In O.S. No. 111/2024

Between :

1. Upputuri Rama Devi, W/o. Kaleswara Rao, Hindu, Aged about 48 Years, Resident of Door No. 3-35, Main Road, Eturu,N.T.R. District, Andhra Pradesh.
2. Upputuri Kaleswara Rao, S/o. Veerabadra Rao, Hindu, Aged about 51 Years, Resident of Door No. 3-35, Main Road, Eturu, N.T.R. District, Andhra Pradesh.
3. Upputuri Eeswar, S/o. Kaleswara Rao, Hindu, Aged about 28 Years, Resident of Door No. 3-35, Main Road, Eturu, N.T.R. District, Andhra Pradesh.

... Petitioners/Petitioners

And

1. Pulivarthi Lalitha, W/o. Late Venkateswara Rao, Hindu, Aged about 58 Years, Resident of Door No. 32-122, Ashok Nagar, Nandigama Panchayat, Nandigama Mandal, N.T.R. District, Andhra Pradesh
2. Pulivarthi Venkata Rao, S/o. Late Venkateswara Rao, Hindu, Aged about 40 Years, Resident of Door No. 32-122, Ashok Nagar, Nandigama Panchayat, Nandigama Mandal, N.T.R. District, Andhra Pradesh.
3. Veluri Sireesha, W/o. Koteswara Rao, Hindu, Aged about 38 Years, Resident of Door No. 32-134/B, Nandigama Panchayat, Nandigama Mandal, N.T.R. District, Andhra Pradesh.
4. Ravilla Nagini, W/o. Murali Krishna, Hindu, Aged about 37 Years, Resident of Flat No. 411, Aakruthi Enclave, Phase-I, Infront of Bank of Maharastra, KPHB Colony, Kukatpalli, Hyderabad, Telangana.
5. Maddipatla Sujatha, W/o. Srimannarayana, Hindu, Aged about 44 Years, Resident of Door No. 17-48/1, Nandigama Nagar Panchayat, Nandigama Mandal, N.TR. District, Andhra Pradesh.

... Respondents/Respondents

To

**4th Respondent :**

Ravilla Nagini, W/o. Murali Krishna, Hindu, Aged about 37 Years, Resident of Flat Nop. 411, Aakruthi Enclave, Phase-I, Infront of Bank of Maharastra, KPHB Colony, Kukatpalli, Hyderabad, Telangana.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్స్ పై తెలిపిన రెస్పాండెంట్స్ 1, 2, 3, 4 మరియు 5లకు ఆర్డర్ 5 రూల్ 20 సిపిసి ప్రకారం నోటీసులు జారీ చేయగా సదరు నోటీసులను 4 రెస్పాండెంట్ తీసుకొననందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినారు. సదరు కేసును మీ హాజరు నిమిత్తం ది. 09-01-2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు 4వ రెస్పాండెంట్ ది. 09-01-2026వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల కేసును మీ పరోక్షముగా తీర్మానించబడును అని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేదీ : 09-01-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**జి. రామారావు**

పిటిషనర్స్ తరపున న్యాయవాది

నందిగామ

06-01-2026


# మంత్రి చొరవతో దీక్ష విరమించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు..

- అసిస్టెంట్ ప్రొఫెసర్లతో ఫోన్లో సంభాషణ
- మంత్రి హామీతో దీక్ష విరమణ
- రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్లలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దిశగా అడుగులు పడాయి.
- వేతన సవరణ కోరుతూ గత 15 రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రాష్ట్ర సమాచారఉపార సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు..






**నూజివీడు,జనవరి 7 (వార్తాప్రభ) :** గత ఎనిమిది సంవత్సరాలుగా వేతన సవరణ కోరుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేతన సవరణకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పటికీ యూనివర్సిటీ నుంచి అవసరమైన సమాచారం అందడంలో జాప్యం జరుగుతోందని అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం మంత్రి పార్థసారథిని వ్యక్తిగతంగా కలసి తమ సమస్యలను వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, యూనివర్సిటీ ఛాన్సలర్ మూర్తి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని మంత్రి పార్థసారథి తెలిపారు. బుధవారం అసిస్టెంట్ ప్రొఫెసర్లను వ్యక్తిగతంగా కలవాల్సి ఉన్నప్పటికీ, అత్యవసర పనుల నిమిత్తం అమరావతి వెళ్లవలసి రావడంతో ఆయన ఫోన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సంభాషించారు.వేతన సవరణ అంశంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నందున పరిష్కారానికి కొద్దిగా సమయం పట్టే అవకాశం ఉందని, అయినప్పటికీ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఉన్నత విద్యాశాఖ నుంచి సమాచారం అందిన నేపథ్యంలో, దీక్షను విరమించాల్సిందిగా మంత్రి పార్థసారథి అసిస్టెంట్ ప్రొఫెసర్లను కోరారు. దీంతో గత 15 రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్షను అసిస్టెంట్ ప్రొఫెసర్లు విరమించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి గారి వ్యక్తిగత సహాయకులు గణేష్ నిమ్మరసం అందించి ప్రొఫెసర్లతో దీక్ష విరమింపజేశారు.

# మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు

- మిరప రైతులకు భరోసా....ఇ-క్రాప్ 100% అమలుకు చర్యలు
- రసీదులు, మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- మిర్చి సీజన్‌పై ముందస్తు సమీక్ష సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి/గుంటూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బట్టి పంటలను పండించేలా ఒక క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తు న్నారని తెలిపారు.

## స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్న ఈవో హరికృష్ణ కుమార్



**విస్సన్నపేట,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలలో భాగంగా పారిశుద్ధ్యం డ్రైనేజీ వ్యవస్థ తదితర పనులను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో ఈవో హరికృష్ణ కుమార్ పరుగులు పెట్టిస్తున్నట్లు సర్వత్ర వినిపిస్తుంది.

## కూటమి నాయకుల మర్యాద పూర్వక కలయిక



**విస్సన్నపేట,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో ఆర్ బిఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు గృహానికి జనసేన విజయవాడ పార్లమెంట్ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు వచ్చిన సందర్భంలో ఫ్లవర్ బొకే అందించి చిరు సత్కారం చేశారు. అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెపోగు నాగమణి, గ్రామ పార్టీ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మాజీ సర్పంచ్ నరసింహారావు, కాపు నాయకులు జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు జన్నపనేని వెంకట రవీంద్ర, జనసేన నాయకులు తిరుమల రావు నందమూరి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## లక్కీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**విస్సన్నపేట,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పుట్రేల రోడ్డులో లక్కీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను మండల తాసిల్దార్ కే లక్ష్మ కళ్యాణి ఎంపీడీవో చిన్న రాట్నాలు సంయుక్తంగా ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో విస్సన్నపేట మండల కేంద్రంలో రెస్టారెంట్ ప్రారంభించడం ఆనందదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు,జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ గద్దల మల్లయ్య, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, కంభంపాటి బ్రదర్స్, వైసిపి లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి సిరసాని ప్రకాష్, అప్పి రెడ్డి జయకర్ తిరుపతి రావు, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాధాకృష్ణ, బహదూర్ భాష తదితరులకు అమానుల్లా ఎన్వి కుటుంబరావు .వి నాగేశ్వరరావు ఉప్పు ఆంజనేయులు తదితర భాగస్వామ్యులు ఆహ్వానం పలికారు. అరేబియన్ మండి మా ప్రత్యేకత అని మినీ ఫంక్షన్లు చేసుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందుపరిచినట్లు చెప్పారు.

## కోటేశ్వరరావు మాస్టర్ సతీమణి సూర్య నాగమణి కన్నుమూత



**హనుమాన్ జంక్షన్,జనవరి 7 (వార్తాప్రభ) :** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు సతీమణి సూర్య నాగమణి ( 75 ) బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు హనుమాన్ జంక్షన్ లో వారి స్వగృహంలో పరమపదించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు , గురువారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోటేశ్వరరావు మాస్టర్ స్నేహితులు అభిమానులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జన్మదినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొద్దిగా లివర్లోగా ఉంటే వాడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ అథెంటికేషన్ సర్టిఫైట్ చైర్మన్ ఎస్ దేవదత్ ముఖ్యఅతిథిగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంగల శీను, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, కిలారి అప్పారావు, వడ్లమూడి చంటి పల్లెపాం రాంబాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు శివ బాజీ, కంభంపాటి బద్రీనాథ్, వడ్లమూడి మాధవరావు దాయక వెంకటనారాయణ తదితరులు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమం నకు ముందు దేవదత్ మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని గత ప్రభుత్వంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు వైసిపి ప్రభుత్వం పెంచిందని చంద్రన్న ప్రభుత్వ పాలనలో విద్యుత్ ఛార్జీలు తగ్గించడం జరిగింది అన్నారు.

# గ్రామాల ముఖచిత్రం మార్చనున్న పల్లెపండుగ 2.0

- పల్లెలలో రహదారుల అభివృద్ధి
- ప్రజల ఆరోగ్య సంరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు







**జి.కొండూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** పల్లెపండుగ 2.0తో గ్రామాల ముఖచిత్రం మారబోతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి, రూ.25 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో ప్రభుత్వం 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామాల్లోనే హెల్త్ సెంటర్ల నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జి.కొండూరు-గంగినేనిపాలెం వరకు కేజీవై రహదారి జనవరి నెలాఖరులోగా పూర్తి అవుతుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.30 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశామన్నారు. పంచాయతీ రాజ్ బీటీ రహదారుల అభివృద్ధికి మరో రూ.12.20 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. గంగినేనిపాలెం గ్రామంలో అన్ని రోడ్లు సంపూర్ణం గా సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, ఎంపీపీ వేములకొండ లక్ష్మ తిరుపతమ్మ, పిఎసిఎస్ చైర్మన్ మంగళంపాటి వెంకటేశ్వరరావు,మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, పంచాయతీరాజ్ డిఈ వెంకన్న, ఉయ్యూరు వెంకట నరసింహారావు, డాక్టర్ ప్రసన్న రాణి, లంక రామకృష్ణ, పజ్జూరు రవికుమార్, అంకెం సురేష్,స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు తదితరు లు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత చర్యలు : ఎస్పీ, జేసీ





**కాకినాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఈనెల 8,9 10వ తేదీలలో కాకినాడ, పిఠాపురం నియోజకవర్గాల పర్యటించనున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, ఇంచార్జి కలెక్టరు, జేసీ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన విస్తృత ఏర్పాట్లను వారు పర్యవేక్షంచారు. పర్యటనా ప్రదేశాలను సందర్శించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పిఠాపురం ఉ ఆర్ఆర్ బిహెచ్ కళాశాల గ్రౌండ్,ఆర్, బి గెస్టు హౌస్,కాకినాడ ఉ రాంకోస తదితర ప్రాంతాలు సందర్శించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టరు అపూర్వ భరత్,ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు,కాకినాడ ఎస్డీపిఓ దేవరాజ్ మనీష్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ ఎఆర్ డీఎస్పీ వి.శ్రీహరి రావు పిఠాపురం సిఐ జి. శ్రీనివాసరావు సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్‌గా గంగుమోలు శివన్నారాయణ



**పెడన,జనవరి 7 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం టిడిపి అను బంధ విభాగం ఐటిడిపి ఇంచార్జ్ గా గంగమోలు శివన్నారాయణ నియమితులయ్యారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన శివన్నారాయణ పార్టీకి గత కొన్నేళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్నాడు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ఈ పదవిని కేటాయించారు. పార్టీపై నిబద్ధతతో చురుకైన కార్యకలాపాలతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ బాధ్యత రావడం ప్రశంసనీయం. ఈ సందర్భంగా ఆయనకు కృత్తివెన్ను మండల టీడీపీ నాయకుడు పిన్నింటి రత్తయ్య మల్లేశ్వరం గ్రామ సర్పంచి చెన్ను శ్రీనివాస్ తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ

- సానా సతీష్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు




**కాకినాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** జిల్లాలో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తెలిపారు. కాకినాడ శాంతినగర్ గల రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురజనాపల్లి క్రికెట్ టీమ్ క్రీడాకారులకు కిట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఫౌండేషన్ సభ్యుడు సత్తిబాబు, చార్లీ, మురళి,రమేష్,సుధీర్ లు గురజనాపల్లి క్రికెట్ టీమ్ కు క్రికెట్ కిట్ అందజేసారు. ఈ సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ గురజనాపల్లి క్రికెట్ టీమ్ క్రికెట్ కిట్ కోరారని,వారికి ఫౌండేషన్ తరపున కిట్ అందించినట్లు చెప్పారు. గురజనాపల్లి టీం సభ్యుడు రాజేష్ మాట్లాడుతూ క్రికెట్ ప్రాక్టీసు కిట్ లేక ఇబ్బందులు పడుతున్నామని దానిని సానా సతీష్ బాబు ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించి తమ టీమ్ కు క్రికెట్ కిట్ ను అందించిన చైర్మన్ తలాటం హరీష్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో గురజనాపల్లి టీమ్ సభ్యులు పబ్బినీడి రాజేష్,గోవిందరాజు, మణికంఠ,సోమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి మహోత్సవాలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం



**గన్నవరం,జనవరి 7 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెద్ద అవుటపల్లిలో సెయింట్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలు జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు హాజరుకావాల్సిందిగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ వివరించారు. ప్రతి ఏటా ఈ వర్ధంతి మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, రెబ్బా తంబి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం గ్రహీతకు ఘన సత్కారం



**నందిగామ,జనవరి 7 (వార్తాప్రభ) :** బళ్ళారి రాఘవ కళా సమితి అధ్యక్షులు బొబ్బిళ్ళపాటి సాయి ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను వారి కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బొబ్బిళ్ళపాటి సాయిని శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళా రంగాల అభివృద్ధికి బొబ్బిళ్ళపాటి సాయి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. ఇటువంటి పురస్కారాలు మరెన్నో అందుకుని సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కళాభిమానులు పాల్గొని బొబ్బిళ్ళపాటి సాయికి అభినందనలు తెలిపారు.

## పలు సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక 12వ వార్డు శ్రీ రామలింగేశ్వర నగర్‌లోని అయ్యప్ప స్వామి గుడి వద్ద రూ.25 లక్షల 90 వేల వ్యయంతో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు పట్టణంలోని పలు రోడ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నందిగామ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో రహదారి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ సీసీ రోడ్డును నిర్మించడం ద్వారా విద్యార్థులు, పాదాచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు పూర్తిగా తొలగిపోయాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు నివారించడంతో పాటు భద్రతాయుతమైన రాకపోకలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నాణ్యమైన పనులు చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ప్రాంత ప్రజలు సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.



విజయవాడ ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, కర్నూలు జిల్లా బీజేపీ సెక్రటరీ వుస్సేనప్ప యాదవ్, యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు ప్రగడ నరసింహారావు యాదవ్ తదితరులు

**-విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :**

## గణంగా దీపాలతో గ్రామోత్సవం..



**పొద్దుటూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** ధనుర్మాస తిరుప్పావై 23వ రోజున దీపాలతో గ్రామోత్సవం తిరుప్పావై అండాళమ్మ గారికి ఒడిబియ్యము, సారే కార్యక్రమం ఈరోజు ప్రొద్దుటూరు శ్రీకృష్ణ ఆలయంలో యాదవ సేవా సంఘం తరపున జరిగినది. ఈ కార్యక్రమమునకు మహిళలు విశేషంగా పాల్గొని దీపాలను తీసుకొని గ్రామోత్సవం జరిగినది. అమ్మవారికి ఒడిబియ్యము సారే సమర్పించినారు తదనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించినారు. ఉదయం పూట ఫలహారము అందించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు శ్రీకృష్ణాలయం యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఆకర్షించిన దేవతా దర్శనం

### సత్యసాయిబాబా పాత్రలో తురగా



**కాకినాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** సత్కళావాహిని 56వ వార్షికోత్సవం జనవరి 6వ తేదీ సత్కళావాహినిలో సర్వ దేవత దర్శనం రూపకం వ్యవస్థాపకులు ఈవీ కృష్ణమాచార్యులు నేతృత్వంలో రూపొందించబడింది దానిలో సత్యసాయిబాబా పాత్రలో తురగా సూర్యారావు నటించారు. ముఖ్య అధితిగా బిజెపి ఉపాధ్యక్షులు గీసాల శ్రీనివాసరావు సత్కళా వాహిని అధ్యక్షులు నరసరాజా. జనరల్ కార్యదర్శి కలగా శివరాణి వర్కింగ్ కార్యదర్శి పున్నం సత్యానందం వేంకటేశ్వరునిగా యువవాహిని గౌరవ సలహాదారులు శివునిగా శ్రీనమఃశివాయ, రామునిగా రామకృష్ణరావు,కృష్ణుడగా రామం, షిర్డీ సాయిగా గుప్తా నటించి నారు ఈకార్యక్రమంలో సత్కళావాహిని యువ వాహిని అధ్యక్షురాలు కాకి నాగమణి తదితర సభ్యులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి 7 (వార్తాప్రభ) :** ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మైనంపల్లి



మల్కాజిగిరిజనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్గుడాలో డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ యూసి బాయ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు ప్రారంభించడం జరిగింది 10 తారీకు పురస్కరించుకొని జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లక్ష్మకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బీకే శ్రీనివాస్ గుండా నిరంజన్ పిట్టల శ్రీనివాస్, జివన్వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,పిట్టల నాగరాజు,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాల్ రాజ్ యాదవ్,ఆగమయ్య,ఆశా,రోజా రమణి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో గంజాయి ముఠా గుట్టురట్టు.

**ఇద్దరు అరెస్ట్.. 1.3 కేజీల గంజాయి స్వాధీనం**



**జగద్గిరిగుట్ట, జనవరి 7, (వార్తాప్రభ)** : నగర శివార్లలో డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా జగద్గిరిగుట్ట పోలీసులు విజయం సాధించారు. గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**మహారాష్ట్ర నుండి గంజాయి రవాణా**పోలీసుల వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శిరిడీ హిల్స్ ప్రాంతంలో నివసించే సుబ్బారావు అనే వ్యక్తి ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడు మహారాష్ట్రలోని రాయగడ్ ప్రాంతం నుండి గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్నాడు. ఇతనికి సహకరిస్తున్న అమర్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**బస్తీలే లక్ష్యంగా విక్రయాలు** నిందితులు ఇద్దరూ కలిసి జగద్గిరిగుట్ట మరియు దాని చుట్టుపక్కల ఉన్న బస్తీలే లక్ష్యంగా గంజాయి దందాను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా: శిరిడీ హిల్స్, రాజీవ్ గృహకల్ప కూన మహాలక్ష్మ నగర్, తులసి నగర్ ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్ జగద్గిరి నగర్, శ్రీనివాస్ నగర్ మరియు గాజులరామారంఈ ప్రాంతాల్లోని యువతకు మరియు బస్తీ వాసులకు గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.

**పోలీసుల మెరుపు దాడి – రిమాండ్‌కు నిందితులు** పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన జగద్గిరిగుట్ట పోలీసులు, నిందితుల స్థావరంపై దాడి చేశారు. సుబ్బారావు వద్ద నుండి 1.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**పోలీసుల హెచ్చరిక** బస్తీల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరుగుతూ గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. యువత జీవితాలను నాశనం చేసే ఇలాంటి అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

## జగ్గయ్యపేట ఐటిఐ కాలేజీ నిర్మాణానికి భారీ విరాళం

**ప్రకటించిన పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్.**

**వెనిగళ్ళ సురేష్ సేవలు అభినందనీయం- తన్నీరు నాగేశ్వరరావు..**



**పెనుగంచిప్రోలు, జనవరి 7( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం, కొనకంచి గ్రామంలో ఉన్న పారమౌట్ ఇండస్ట్రీ నందు పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ జగ్గయ్యపేట పట్టణం లో ఉన్న గెంటేల శకుంతలమ్మ కళాశాల స్థలంలో ఐటిఐ కాలేజీ నిర్మాణానికి కోటి రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేసిన సందర్భంగా వైసీపీ నాయకులతో కలిసి బుధవారం వారి కార్యాలయం నందు మెమెంటో, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా అభినందనలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ సేవలు అభినందనీయం అని, నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప పరిణామం అన్ని అన్నారు.స్థానికంగా ఉన్న యువతకు ఐటీతోపాటు టెక్నికల్ స్కిల్స్ ఎంతో అవసరమని ఆలోచన చేసి ఈ కాలేజీ నిర్మాణానికి కోటి రూపాయలు విరాళంగా అందజేశారని పేర్కొన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో వాటర్ ప్లాంట్ల నిర్మాణం మరియు వైకుంఠ వాహనాలు, ఇండస్ట్రియల్ ఉద్యోగస్తులకు ప్రోత్సాహం అయితేనే చాలా చాలా సేవా కార్యక్రమాలు చేశారని సురేష్ ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గుత్తా శంకర్రావు, బూడిద నరసింహ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, గింజుపల్లి శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, పెనుగంచిప్రోలు సీనియర్ నాయకులు వూట్ల నాగేశ్వరావు, ఏసుపోగు శ్రీనివాసరావు, గూడపాటి శ్రీను, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ దేరంగుల శ్రీనివాస్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు బండి రంజిత్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు భైర బోయిన బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

**జేబిపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాల్వంచ: కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరీ ఇసుక,కంకర దందా చేస్తున్న మామూళ్ల మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్,ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచినా ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమూళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక,కంకర,గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,నాగుల రవికుమార్,నిట్ట నరసింహరావు,ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం ఇక ఆధ్యాత్మిక ప్రాంతం!!

● సమ్మక్క సారలమ్మ ప్రాంగణం శోభాయమానం ● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఇక ఆధ్యాత్మిక ప్రాంతంగా ఫరిడవిల్లబోతున్నదని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం గోదావరి నది తీరాన పునర్నిర్మాణం అవుతున్న సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు ఎమ్మెల్యే. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....... సమ్మక్క సారలమ్మ ప్రాంగణం శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈనెల చివరివారంలో జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై సమ్మక్క సారలమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# "సోమనాథు నగర స్టడీ టూర్ హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగిస్తాం.

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జనవరి 7 (వార్తాప్రభ):**గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో,గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్ నగరంలో చేపట్టిన స్టడీ టూర్‌లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ అధ్యయన పర్యటనలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మ నేతృత్వంలో మొత్తం 50 మంది కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సోమనాథ్ నగరంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి విధానాలు, రహదారులు,పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పర్యాటక అభివృద్ధి,నగర సౌందర్యీకరణ వంటి అంశాలను అక్కడి అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు.అలాగే భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాలు,పాలనలో తీసుకుంటున్న నూతన చర్యలపై అవగాహన పొందా.ఈ అధ్యయనంలో భాగంగా, సోమనాథ్ నగరంలో విజయవంతంగా అమలవుతున్న అభివృద్ధి విధానాలను హైదరాబాద్ నగరానికి అన్వయించుకునే అవకాశాలపై చర్చించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అవసరమైన నియమ నిబంధనలు,పాలసీ మార్పులు, ప్రణాళికాబద్ధ అభివృద్ధి అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేశారు.ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం రెండు నగరాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడం, పట్టణాభివృద్ధి,పౌర సౌకర్యాలు, పరిపాలనా విధానాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడం అని ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ స్టడీ టూర్ ద్వారా లభించిన అనుభవాన్ని గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిలో వినియోగించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే

● ఈ దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ ● సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా ● జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ● సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ● జూలూరుపాడు మండల కేంద్రంలో భారీ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూల్లూరుపాడు,కొత్తగూడెం : ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్ళు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. జూలూరుపాడు చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం పలికి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్, డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానిలకు పూలమాలలు వేసిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈ దేశాన్ని అంబానీ ఆదానీలకు నరేంద్ర మోడీ మరింత బలవంతుడిని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో పేద ప్రజలకు పోడు భూమల పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఐ కి ఉందని, దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలకు సమీకరించి పోరాటాలలో అగ్ర భాగాన నిలిచారని కార్మిక విద్యార్థి రైతు మహిళ యువజన సంఘాలు నిర్మించి దేశ సమైకృత కోసం పోరాటాలు నిర్వహించారని ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, వేల్పుల మల్లికార్జున్, మున్నా లక్ష్మ కుమారి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లుల పోటీలతో ముందే ఉట్టిపడిన సంక్రాంతి...



**గుడ్లవల్లేరు:జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రంగవల్లుల పోటీలతో సంక్రాంతి ముందే ఉట్టిపడింది. జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలు, బాలికలు, యువతులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక తూర్పు వైపు చెరువు గట్టు రామాలయం వద్ద ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముందే సంక్రాంతి ఉట్టి పడినట్లుగా జరిగిన ఈ పోటీల్లో మహిళలు, బాలికలు, యువతులకు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు...

**వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి**



**గుడ్లవల్లేరు:జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** న్యాయ వ్యవస్థలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని మామిడికోళ్లలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు నివాసానికి బుధవారం ఆయన విచ్చేసి విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత బాబు సర్కార్ వలన న్యాయ వ్యవస్థలో మానవ హక్కుల ఉల్లంఘనలకు తావిస్తున్నట్లు పేర్కొన్నారు. రూల్ లా ప్రకారమే న్యాయ వ్యవస్థ నడవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా...వ్యవస్థలు మారవని గుర్తు చేశారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## పుస్తకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే!!



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా, ఉస్మానియా యూనివర్సిటీ మిస్ట్రీ ప్రొఫెసర్ పద్మావతి సంయుక్తంగా సంపాదించిన డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పుస్తకాన్ని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపాదకీయం చేసిన ప్రొఫెసర్లను ఎమ్మెల్యే అభినందించారు. తన చేతుల మీదుగా ఆవిష్కరించే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, స్టాఫ్ సెక్రటరీ సుబ్బారావు, లెక్చరర్లు నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**కూకట్ పల్లి, జనవరి7(వార్తాప్రభ):**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్పను కూకట్పల్లి జర్నలిస్టులు నాగరాజ్ యాదవ్, మహేందర్ నాయక్, శ్రావణ్ లు మర్యాదపూర్వకంగా శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కూకట్పల్లి పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిఐ తిమ్మప్ప తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నయని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, క్రమశిక్షణతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నారని తెలిపారు. అనంతరం సిఐ తిమ్మప్ప ప్రజల సహకారంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

## ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్ కలిసిన చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జనవరి7(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్ గా నియమితులైన చాముండేశ్వరీని బుధవారం కుకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి ఆల్విన్ కాలనీ సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొగుళ్ల కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



**మల్కాజిగిరి;జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు పుట్టినరోజు సందర్భంగా వినాయక నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతోష్ మాత చౌరస్తాలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కంటి పరీక్షలో పల్ల పరీక్షలు కిడ్నీ పరీక్షలు హార్ట్ గుండె పరీక్షలు మొత్తం బాడీ చెకప్ చేయడం ఉచితంగా కంటి అద్దాలు సుమారు 250 మందికి ఇవ్వడం జరిగినది మా గౌరవ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**ఆసిఫాబాద్ జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబు సహనం.. ఏపీకి మంచిదే ..!

రెండు కీలక విషయాల్లో కొర్రీలు పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు చాలా సంయమనం పాటిస్తున్నారన్నది విశ్లేషకులు చెబుతున్న మాట. ఈ సహనాన్ని కొందరు తెలంగాణ వాదులు.. వేరే రూపంలో అర్థం చేసుకుంటున్నారని కూడా చెబుతున్నారు. కానీ.. ఇలాంటి ఆలోచనలు సరికావని అంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితిని కాచి వడబోసిన చంద్రబాబుకు.. ఎక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసునని.. అందుకే ఆయన సహనం వహిస్తున్నారని చెబుతున్నారు. ఈ సమస్య తెలంగాణ ఆవిర్భావానికి ముందు నుంచి కూడా ఇరు రాష్ట్రాల మధ్య వివాదంగా ఉంది. అప్పట్లోనే పోలవరాన్ని అడ్డుకుంటూ.. తెలంగాణ వాదులు ప్రకటనలు గుప్పించారు. ఇప్పటికీ బీఆర్ఎస్ మాజీ నాయకురాలు కవిత దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉండడం గమనార్హం. అయినప్పటికీ.. చంద్రబాబు సహనంతోనే ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ విషయంలోనూ ఆయన చెబుతున్నది మంచిదేనన్న అభిప్రాయం ఉంది. వృథాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసి పట్టుకుని ఏపీ, తెలంగాణకు కూడా మేలు జరిగేలా వినియోగించుకుందామన్న చంద్రబాబు దూరదృష్టితో కూడిన ఆలోచనను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతోందన్నది కీలకం. పైగా.. దీని వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం వాటిల్లదన్న నిపుణుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. అయినప్పటికీ.. సహనంతోనే సమస్యలను పరిష్కరించుకు నేందుకు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు.మంచో చెడో తెలియదు కానీ... రేవంత్ వల్ల చంద్రబాబు రెండు సార్లు ఇరుకున పడ్డారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారంలో ముందు వెనుక ఆలోచన లేకుండానే.. రేవంత్ రెడ్డి సొమ్ములు ఇస్తూ.. వీడియో కెమెరాలకు చిక్కారు. దీనివల్ల చంద్రబాబు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు పోలవరం-బనకచర్ల వ్యవహారంలోనూ ఆయన అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు.. నాలుగు గోడల మధ్య జరిగిన సంగతులను బయట పెట్టడం ఎంత వరకు సబబు అనేది కీలక ప్రశ్న. ఏదైనా ఉంటే.. అదే నాలుగు గోడల మధ్య తేల్చుకుని ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## 3 వ రోజుకు చేరిన పీఏసీఎస్ సిబ్బంది రిలే దీక్షలు



**ఇబ్రహీంపట్నం, జనవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి):** తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ సహకార సంఘాల ఉద్యోగుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరాయి. దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సహకార బ్యాంక్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షలకు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మైలవరం అధ్యక్షులు ఎస్ వజరుద్దీన్ ఖాదిర్, ఉపాధ్యక్షులు రవికుమార్, కే సతీష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 విడుదల చేసినా సాధికార కమిటీలు నేటికీ అమలు చేయడానికి చర్యలు తీసుకోలేదన్నారు. 2019 నుంచి యూనియన్లు, అసోసియేషన్లు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని సంబంధిత అధికారులను కోరుతున్నామని, పరిష్కారం లభించని పక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. రిలే దీక్షల్లో సహకార శాఖ సిబ్బందిపవన్, రవికుమార్ వేణు, లక్ష్మ పాల్గొన్నారు.

## రామానాయుడుకు జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు



**పెదన జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గరికపాటి రామా నాయుడు ను ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం నాడు రామా నాయుడు పుట్టినరోజు కావడంతో పెడన నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఇతర సహచరలతో కలసి జగన్ ను కలిశారు. ఈసందర్భంగా గరికపాటి ని అభినందించారు.

## తాతయ్య సుద్దులు



ఎంచరాదు నెపములను
విరచరాదు మనసులను
పరుల గుట్టు రాద్ధాంతము
చేయరాదు ఏమాత్రము
ఉచితంగా వచ్చేది
శాశ్వతము కాదు కాదు
జీవితాన మిగిలేది
మంచికి మించి ఉండదు
దెబ్బదీయకూడదోయ్!
సున్నిత మనోభావాలు
కష్టబెట్ట కూడదోయ్!
కన్నవారి హృదయాలు
వెన్నుపోటు పొడవరాదు
ఆప్తులను విడవరాదు
బంధాలు సున్నితమే
అందరికీ అవగతమే

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు పరిశీలించిన ఉన్నతాధికారులు





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (ఇంద్రకీలాద్రి) వద్ద జరుగుతున్న ప్రధాన అభివృద్ధి పనులను హెడ్ ఆఫీస్ చీఫ్ ఇంజనీర్ జి.వి. శేఖర్, ఆలయ ఈవో (స్పెషల్ గ్రేడ్ కలెక్టర్) వి.. శీనా నాయక్ తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రసాదం పోటు, నూతన అన్నదానం భవనం, ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి ప్రధాన పనులను అధికారులు తనిఖీ చేశారు. దసరా మరియు భవానీ దీక్షలు ముగియడంతో, నిలిచిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, అతి త్వరలోనే భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని చీఫ్ ఇంజనీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలో ఇంజనీర్-1_.వి.ఎస్.ఆర్. కోటేశ్వరరావు, ఈఈ రాంబాబు, డీఈలు అశోక్, రవీంద్ర, ఏఈలు, అలాగే కాంట్రాక్టర్లు వెంకటరావు , శేషగిరిరావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## టాక్టికల్ అర్బనిజంలో భాగంగా వ్యాపారస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి.శ్రీమతి షీరిన్ బేగం సూచనల మేరకు వన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు, ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ ఉమమహేశ్వర రావు , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణరామ్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కొండల రావు, ఆర్.ఎస్.ఐ.శ్రీధర్ వారి సిబ్బందితో కలిసి బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీని లో భాగంగా కేఆర్ మార్కెట్ నుండి పంజా సెంటర్ వరకు మరియు పంజా సెంటర్ నుండి తారపేట, గణపతి రావు స్ట్రీట్ వైపు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించి, పాదచారులకు, ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాల షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి మీటింగ్ కు హాజరు కావాలని తెలిపిన సంగతి విధితమే......ఈ నేపథ్యంలో బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పలు వ్యాపారస్థులతో మీటింగ్ నిర్వహించి యజమానులకు రోడ్డును ఆక్రమించరాదని, ఇష్టానుసారం రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, రోడ్లపై ఎటువంటి వస్తువులను పెట్టరాదని వివరించారు. వాహనదారులను ఇబ్బందులకు గురిచేయకుండా వస్తువులను లోనికి పెట్టుకోవాలని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతి రోజూ తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని, ఇటువంటివి రిపీట్ అయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు , వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ ఉమమహేశ్వర రావు , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణరామ్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ కొండల రావు, ఆర్.ఎస్.ఐ.శ్రీధర్, మరియు వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు

## భారత మాతకు పూజలు నిర్వహించుకోవాలి

● దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి ● బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ



**చెరుకుపల్లి మండలం జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానం ఆవరణంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారుజామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నగర సంకీర్తన మేలుకొలుపు ముగింపు కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 12వ తేదీ వివేకానంద జయంతి .12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు., 10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు. 15, 29 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి గ్రామంలో భారతమాత ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు వామనపల్లి కోటేశ్వరరావు మాచర్ల రంగారావు, కొసనం భాస్కర వెంకటరమణ, మురుగుడు శ్రీనివాసరావు చందులూరి నరసింహారావు రామిశెట్టి సత్యమోహన్రావు మాచర్ల తులసి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోఅయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శన

### ఈనెల 11వ తేదీ నుంచి ట్రేడ్ కే ఎస్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ట్రేడ్ కే ఎస్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఈ నెల 11 తేదీనుండి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు మొగిలి రాజా తెలిపారు. రామ మందిరం నమూనా ను విజయవాడ నగర ప్రజలు ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. శ్రీరామచంద్రుని దివ్య ఆశీస్సులు పొందేందుకు నగర ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిభవానిపురం లోని బబ్బురి గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయవాడ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కే ఎస్ ఫన్ ఫెయిర్ నిర్వాహకులు మొగిలి రాజా, మణి , నారాయణ మాట్లాడుతూ ఎగ్జిబిషన్ ప్రారంభానికి పలు అవాంతరాలు ఎదురైన నేపథ్యంలో ఎగ్జిబిషన్ యొక్క సమస్యను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఈ విషయాన్ని పరిశీలించి ,సానుకూలంగా స్పందించి సరైన పరిష్కారం చూపించి అనుమతుల విషయంలో సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నగర ప్రజలకు ట్రిపుల్ ధమాకా ఆఫర్ కింద అయోధ్య రామ మందిరం నమూనా,, టైటానిక్ షిప్ నమూనా, లండన్ బ్రిడ్జి నమూనా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకే టికెట్టుపై మూడు అద్భుత కళాఖండాలను వీక్షించే అవకాశం కల్పించినట్లు వారు తెలియజేశారు. పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్కు వచ్చే చిన్నారుల కోసం జైంట్ విల్ కొలంబస్ టోరాటోరా బ్రేక్ డాన్స్ ఆట వస్తువుల స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మహిళల కోసం కలంకారి ఉత్పత్తులు, కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు. సంక్రాంతి పండుగను నగర ప్రజలు తమ ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎర్రపాటి విష్ణువర్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు

### నిర్మల పాఠశాల డైమండ్ జూబ్లీలో పాల్గొన్న పేర్ని ,కొల్లు.



**మచిలీపట్నం జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలో నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాల బుధవారం గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గనుల భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వైయస్సార్సీపి పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని నాని పాల్గొన్నారు. నిర్మల పాఠశాల లో ఒకే వేదికను పంచుకున్న మచిలీపట్నం రాజకీయ ప్రత్యర్థులు. పాఠశాల వేదిక పై ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్ర ,మాజీ మంత్రి పేర్ని నాని కనిపించి చూపరులను ఆశ్చర్యం కలిగించారు. నిర్మల పాఠశాలలో మొదటిగా మాజీ మంత్రి పేర్ని నాని స్టూడెంట్ గా ఉన్నారు. ఆ తర్వాత కొల్లు రవీంద్ర ఆ పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఒకే పాఠశాలలో చదువుకున్న వీరి ఇరువురు రాజకీయాల్లో కీలక నేతలుగా ఎదిగారు. మొదటిగా శాసనసభ సభ్యులుగా మాజీ మంత్రి పేరు నాని రాజకీయాల్లో అడుగుపెట్టారు ఆ తరువాత కొల్లు రవీంద్ర రాజకీయ ప్రవేశం చేశారు. గత రెండు దశాబ్దాల కాలం పాటు రాజకీయాల్లో కీలక నాయకులుగా కొల్లు, పేర్ని కొనసాగుతున్నారు. వీరి ఇరువురు రాజకీయ సిద్ధాంతాలు వేరు అయినప్పటికీ నిర్మల పాఠశాల అభివృద్ధి విషయంలో ఒకే మాట పై కొనసాగినట్లు తెలుస్తోంది. అనుక్షణం ఒకరిపై ఒకరు రాజకీయా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకునే విపక్షకులు ఒకే వేదికపై కనిపించడం బహుశా ఇదే మొదటిసారి. పేర్ని ,కొల్లు ఎంచుకున్న రాజకీయ దారులు వేరు కావచ్చు కానీ రాజకీయ ఆలోచనలు మాత్రం బందరు అభివృద్ధిపైనే అనటం లో సందేహామే లేదు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సినీనటుడు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్







**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై సినీ నటుడు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం విజయవాడ చేరుకున్న సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇంద్రకీలాద్రికి చేరుకోగా, ఆలయ అధికారులు మరియు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాజేంద్ర ప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. ఆలయ మర్యాదలతో రాజేంద్ర ప్రసాద్కు శేష వస్త్రాన్ని కప్పి గౌరవించారు. ఆలయ అధికారులు అమ్మవారి, ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారికి వెండి కిరీటం, రూ 2 లక్షల నగదు కానుకగా అందజేత





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి అన్న ప్రసాద వితరణ నిమిత్తం విజయవాడ గుణదల వాస్తవ్యులు శ్రీమతి, ప్రవీణ ప్రసాద్ యార్లగడ్డ కుటుంబ సభ్యులు అమన్, మనవ్ లు వారి పేరిట రూ 2,00,000 అన్న ప్రసాద వితరణ నిమిత్తం మరియు 1 కేజీ 60 గ్రాముల బరువు గల సుమారు 2 లక్షల 50 వేల రూపాయల ఖరీదు కలిగిన వెండి కిరీటం (బంగారుపూత) ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ వి..శీ నా నాయక్ వారిని కలిసి విరాళంగా అందజేశారు.

## పశ్చిమ తెదేపా ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులుగా పల్లెపోగు ప్రసాద్ నియామకం





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ తెదేపా నాయకులు, కార్యకర్తలకు మంచి రోజులు వచ్చాయి. సీనియారిటీ,సిన్సియర్టీకి విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్( చిన్ని) పెద్దపీట వేస్తున్నారు. దానిలో భాగంగా పార్టీని నమ్ముకొని పార్టీ బలోపేతం కోసం పాటుపడిన వారికి వెతికి వెతికి పదవులు ఇస్తున్నారు. ఆ కోవలోనే పల్లెపోగు ప్రసాదు కి సముచిత స్థానం దక్కింది. తెలుగుదేశం పార్టీ,పశ్చిమ నియోజకవర్గం, ఎస్ సి సెల్ వైస్ ప్రెసిడెంట్ గా ఆయన్ని నియమించారు. ఈ సందర్భముగా, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, గౌరవనీయులు పెద్దలు, కేశినేని శివనాథ్ ( చిన్ని) కి, మరియు, _ నాగుల్ మీరా కి, నూర్ భాషా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, అలాగే మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న కి మాజీ మ్మెల్సీ, దూండి రాకేష్ కి, ఆర్యవైశ్య వెల్ఫేర్

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు



**విస్సన్నపేట జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అధికారు లు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ శశికళ మాట్లాడుతూ రైతులు రబ్బీ సీజన్ లో తాము సాగు చేసిన పంటలను సంబంధిత గ్రామ సచివాలయాల పరిధిలో రైతు సేవా కేంద్రాల నందు ఈ పంట నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పంట యాప్ నవీకరణ జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీ రమేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు రైతులు పాల్గొన్నారు.

# అమరావతి కిఅనుసంధానంగా కొండపల్లి రైల్వే స్టేషన్

● కొండపల్లి రైల్వే స్టేషన్ పూర్తి ఆధునికీకరణకు కృషి ● ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) ● రైల్వే స్టేషన్ పరిశీలించిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, రైల్వే అధికారులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్ర రాజధాని అమరావతికి అనుసంధానంగా కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తామని, కొండపల్లి రైల్వేస్టేషన్ ను పూర్తి ఆధునికీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని). స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, బిజెపి రైల్వే శాఖ అధికారులతో కలసి బుధవారం కొండపల్లి రైల్వేస్టేషన్ ను, ఎస్టీ ఏరియాలో రైల్వే ట్రాక్ కింద ఉన్న డ్రైనేజీని పరిశీలించారు ఎంపీ కేసినేని శివనాథ్.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి, ఆధునికీకరణకు,ప్లాట్ఫారం ఎత్తు పెంచడం, ఇతరత్రా సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే రైల్వేశాఖకు తగు ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. అమృత్ భారత్ 2.0 పథకంలో భాగంగా రూ.10 కోట్ల మంజూరుకు విజ్ఞప్తి చేశారన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూకొండపల్లి ఎస్టీ కాలనీ వద్ద రైల్వే ట్రాక్ కింద ఉన్న డ్రైనేజీలో ప్రతి ఏడాది వర్షాకాలం నీళ్లు సక్రమంగా పారుదల కాక అక్కడి ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలతో పాటు, ఈ రైల్వే ట్రాక్ ఏరియాలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై రైల్వే శాఖ ఉన్నతాధికారులు సమగ్ర నివేదిక




ఇవ్వాలని కోరిన మేరకు, ఇక్కడి సమస్యలను రైల్వే అధికారులకు స్వయంగా చూపించి, వివరించినట్లు స్పష్టం చేశారు.కొండపల్లి వాసుల కల అయిన నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం త్వరలోనే సాకారం అవుతుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),



మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి కనెక్టింగ్ రోడ్ల వెడల్పు పెంచాలి

**నేషనల్ హైవే అధికారులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచన**



**ఇబ్రహీంపట్నం, జనవరి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో నేషనల్ హైవే వారు నిర్మిస్తున్న కొత్త బ్రిడ్జ్ మరియు కనెక్టింగ్ రోడ్ల పనులను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, జనసేన పార్టీ ఇంచార్జి అక్కల గాంధీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా కనెక్టింగ్ రోడ్ల వెడల్పు చాలా తక్కువగా ఉందని దీనివలన భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతాయని జనసేన నేతలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెడల్పు కనీసం 7.5 మీటర్లు పెంచితే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నేషనల్ హైవే అధికారులకు రోడ్డు వెడల్పు చేయవలసిందిగా సూచించారు. దీంతో సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన శాసనసభ్యులు కృష్ణప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు స్థానిక ప్రజలు. ఈ కార్యక్రమంలో జనసేన మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, కో- ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, , రాగాల నాని, అశోక్ బాబీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయీస్ సంఘ్ నూతన చైర్మన్, అసిస్టెంట్ సెక్రటరీ, వైస్ చైర్మన్లకు ఘన సత్కారం

**ఇబ్రహీంపట్నం,జనవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి)** బీఈసీ మెంబర్ గా, అసిస్టెంట్ సెక్రటరీగా, బ్రాంచి చైర్మన్ గా గూడవల్లి సుధాకర్ అంచలంచెలుగా ఎదగడం అభినందనీయం, గర్వకారణమని రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, బ్రాంచి కార్యదర్శి గద్దా సురేష్ అన్నారు. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు ఎంప్లాయీస్ సంఘ్ బ్రాంచి నూతన చైర్మన్ గా గూడవల్లి సుధాకర్, అసిస్టెంట్ సెక్రటరీగా పామర్తి శివ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్లుగా కోండ్రు కిశోర్ బాబు, పి.బి.సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. వీరి అభినందన సత్కార సభ వ్యాగన్ వర్క్ షాపు సంఘ్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో నూతన చైర్మన్ సుధాకర్ పై బాధ్యతలు మరింత పెరిగాయన్నారు. కార్మికుల పక్షన ఎంప్లాయీస్ సంఘ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. నూతన చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్య, జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భాను ప్రసాద్, డివిజనల్ సెక్రటరీ అరుణ్ కుమార్, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ గద్దా సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం, సంక్షమానికి ఎంప్లాయీస్ సంఘ్ తరపున రాజీ లేకుండా



కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్లను సంఘ్ నాయకులు, కార్మికులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ్ వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి పి.విమల్ సాయి, ఎస్.బోయాజ్, ఆర్.ఎన్.మద్దయ్య, కూనుబిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతానికి విస్తరించిన ఫ్రీమాసన్రీ సేవా కార్యక్రమాలు

**ఒక సాధారణ వ్యక్తి వెంకట్ సేవా సంస్థ స్థాపించి ఎంతో మందికి అండగా నిలవడం ఆశ్చర్యకరం కలిగింది- విష్ణుభట్ల లక్ష్మనారాయణ**

**గన్నవరం, జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతిఉ466 ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, నూతన వస్త్రాలు, స్నాక్స్ మరియు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతిఉ466 సెక్రటరీ విష్ణుభట్ల లక్ష్మనారాయణ మాట్లాడుతూ, ఫ్రీమాసన్రీ అనేది ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సోదరత్వ సేవా సంస్థ అని ఆయన తెలిపారు. మానవ సేవ, నైతిక విలువల పెంపకం, సామాజిక బాధ్యతల నిర్వర్తనే ఫ్రీమాసన్రీ ప్రధాన లక్ష్యమని విష్ణుభట్ల పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఒక సామాన్య వ్యక్తిగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సేవా భావంతో సంస్థను స్థాపించి పేదలు, దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, విద్యార్థులకు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని విష్ణుభట్ల అన్నారు. మానసిక దివ్యాంగుల కోసం స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు అందించడం గొప్ప సేవగా కొనియాడారు. ఇలాంటి సేవా సంస్థలకు సమాజం బాధ్యతగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని, తమ సంస్థ తరఫున స్పందన కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని విష్ణుభట్ల హామీ ఇచ్చారు.ఫ్రీమాసన్రీ డబ్ల్యూ. మాస్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ విశ్వాసం,




ఆశ, సేవ ఈ మూడు విలువలే ఫ్రీమాసన్రీ పునాదులని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతిఉ466 సంస్థకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రీమాసన్రీ సభ్యులు అంగజాల హనుమాన్, బి.లోకనాథం, జి.హరి శివకుమార్,_.కృష్ణకుమార్ లతో పాటు స్పందన కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నాంచారమ్మ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తా



**కోడూరు, జనవరి 7 (వార్త ప్రభ)** :విశ్వనాధపల్లి అద్దంకి నాంచారమ్మ దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ చైర్మన్ తోట వెంకట సూర్య నరసింహారావు తెలిపారు. బుధవారం నాంచారమ్మ దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఆలయ ఈవో జయశ్రీ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. మచిలీపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి కే శ్రీనివాసరావు పాలకమండలి సభ్యులతో ప్రమాణం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏం సి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు విచ్చేసి పాలకమండలి సభ్యులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు పాలకమండలి సభ్యులు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ధూళిపూడి రమాదేవి,రామని మల్లికార్జునరావు,సనక రజని, వీరంకి కొండలరావు,తోట సోమశేఖర రావు,బాదర్ల నాగ నవీన్ ,బత్తుల కుమారి,పులిగడ్డ సముద్రవేణి,చెరుకూరి సరళ కుమారి,అడుసుమిల్లి రవి ప్రసాద్, అర్చకులు ఘంటసాల పార్థసారథి,గ్రామ పెద్దలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి.. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు**



**చేజర్ల జనవరి 07 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి కూడలిలో బుధవారం చేజర్ల ఎస్సై ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు.లైసెన్స్ లేకుండా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు చలానాలు విధించారు.రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు పేర్కొన్నారు.

## సైబర్ క్రైమ్స్, డిజిటల్ అరెస్టులు, సోషల్ మీడియా కేసులను త్వరితగతిన చేదించడానికి సిబ్బందికి ప్రత్యేక నిపుణులచే శిక్షణా తరగతులు

***శిక్షణ ఇచ్చిన సిబ్బందికి ప్రత్యేక నిపుణులను మేమేంటో లతో సత్కరించిన పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు***



**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా కేసులను త్వరితగతిన ఛేదించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అనే సదుద్దేశంతో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో కమీషనరేట్ పరిదిలోని పోలీస్ ఉన్నతాధికారులతో, అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది, సైబర్ క్రైమ్ సిబ్బంది మొత్తం 130 మందికి న్యూఢిల్లీ నుండి సైబర్ ఇంటిలిజెన్స్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ పాటిబండ్ల మరియు ఇతర ప్రముఖులతో శిక్షణ ఇస్తున్న సంగతి విధితమే.. ప్రత్యేక నిపుణులు ఈ మూడు రోజుల పాటు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి సైబర్ నేరాలలో మరియు సోషల్ మీడియా కేసులలో నేరస్తులకు శిక్షలు పడేందుకు ఎటువంటి ఆదారాలను, సాక్ష్యలను సేకరించాలి, సైబర్ దాడులు లేదా దుష్ప్రవర్తనను పరిశోధించడానికి, ఎలక్ట్రానిక్ పరికరాల (కంప్యూటర్లు, ఫోన్లు మొదలైనవి) నుండి డిజిటల్ ఆధారాలను గుర్తించడం, సంరక్షంచడం, విశ్లేషించడం మరియు డాక్యుమెంట్ చేయడం, సంఘటనలను పునర్నిర్మించడానికి మరియు ప్రాసిక్యూషన్‌కు మద్దతు ఇవ్వడానికి చైన్ ఆఫ్ కస్టడీ వంటి కఠినమైన విధానాలను అనుసరించడం ద్వారా చట్టపరమైన ఉపయోగం లేదా అంతర్గత దర్యాప్తు కోసం సాక్ష్య సమగ్రతను నిర్ధారించడం మొదలైన వాటి గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రముఖ ప్రొఫెసర్స్ సైబర్ ఇంటిలిజెన్స్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ పాటిబండ్లని, డాక్టర్ మనిషి యాదవ్ ని, కృష్ణ కిరణ్ ని, సంజయ్ కుమార్ ని, కరుణాకర్ రెడ్డి ని, శివ కుమార్ ని, కుమారి ప్రసన్న లక్ష్మ లను మేమేంటో లతో సత్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,..... ముందుగా ఈ శిక్షణ ఇవ్వడానికి వచ్చిన ప్రత్యేక నిపుణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. టెక్నాలజీని పోలీసుల పనిలో సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. మీరు అంధించిన ఈ శిక్షణ వలన అయా కేసులను త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవడంతోపాటు, ధర్యాప్తులో కచ్చితమైన సాక్ష్యలను సేకరించి నింధితులు తప్పించుకోకుండా చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని, అదే విధంగా పోలీసులకు పనిభారం తగ్గుతుందని తెలిపారు.

## తూర్పుపల్లి, మాముడూరులో పొలం పిలుస్తుంది



**చేజర్ల జనవరి 07 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని తూర్పుపల్లి మరియు మాముడూరు రైతు సేవా కేంద్రం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ చాంపియన్ ఫార్మర్ రైతుల వరి పొలాలను నేరుగా పరిశీలించడం జరిగింది.వారి పొలాలలో జింకు లోపాలను గుర్తించడం జరిగినది.అలాగే జింకు స్ప్రే చేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రైతులు అందరూ ఏపీఎస్ఆర్ పోర్టల్ రిజిస్టర్ కాని వాళ్ళ పేర్లు రైతు సేవా కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయి.వాళ్ళు వెంటనే ఆ రైతు సేవ కేంద్రంలో ఏపీఎస్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.అలానే ప్రతి రైతు సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని తెలియజేసారు.ఈకార్యక్రమంలో తూర్పుపల్లి ఎంపీటీసీ సభ్యులు జీ.కృష్ణారెడ్డి ఏఈఓ ఎల్.సుజాత విఎఎ విజయ మరియు రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా 24వ వార్షికోత్సవం

**పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం... విద్యార్థులకు బహుమతి ప్రధానం**



**చేజర్ల జనవరి 07 (వార్తాప్రభ)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 24వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మ జ్ఞానేశ్వరి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా కళాశాల దాతలు రామ్మోహన్ రెడ్డి చేజర్ల ప్రథమ ఎంఈఓ ఇందిర ద్వితీయ ఎంఈఓ మస్తానయ్య స్థానిక పహెచ్సీ మెడికల్ ఆఫీసర్ మెహతాబ్ స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రావణ్ ఆదురుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమేష్ పాడు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి అరుణ కుమారి మరియు తూర్పుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.వక్తల అతిథులు ఉపన్యాసం అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.అలాగే కళాశాలలో చదివిన కళాశాలలో చదివి 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు సాధించిన పూర్వ విద్యార్థులకు పూర్వ విద్యార్థులను సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల చేత జరుపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ లను ఆకర్షించాయి.జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసినది.

## డొంక రోడ్డు చదును పనులు ప్రారంభం



**కోడూరు, జనవరి 7( వార్త ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని నరసింహపురం- నారే పాలెం డొంక రోడ్డు పూర్తి అద్వానంగా ఉండటంతో రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై బడే వారి పాలెం గ్రామానికి చెందిన బడే వీర వెంకటరావు- కోడూరు మాజీ ఎంపిటిసి బడే వీర బాబు స్పందించి జెసిపి సహాయంతో దాదాపు రెండున్నర కిలోమీటర్ల పైగా డొంక రోడ్డు చదను పనులను కూటమి నాయకులు బుధవారం ప్రారంభించారు. రహదారి సమస్యపై స్పందించి చదును పనులు కూటమి నాయకులు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా.. నారే పాలెం, పిట్టలంక, బావి శెట్టి వారి పాలెం ,గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వచ్చేందుకు అత్యంత చెరువు గా ఉండే ఈ డొంక రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం పీపీఏ రద్దు వల్ల ప్రజలపై భారం పడింది

**తెలుగుదేశం పార్టీ ఆరోపణ**

**పెనుగంచిప్రోలు, జనవరి 7( వార్త ప్రభ )**జగన్ ప్రభుత్వం వి ద్యుత్ కొనుగోలు ఓపం దాల రద్దు వల్ల ప్రజల పై భారం పడింది అన్ని పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పాత సీమాహల్ సెంటర్లోని ఆర్ కే పంక్షన్ హాలునందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించి న్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒప్పందాల రద్దు వల్ల ?47,741 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇది విద్యుత్ రంగాన్ని దెబ్బతీసిందని పేర్కొంది. అదానీ గ్రూపుతో కుదిరిన ఒప్పందం వల్ల ప్రజలపై లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని టీడీపీ విమర్శించింది.అయితే, ప్రస్తుత ప్రభుత్వం ట్రూ-అప్ చార్జీలను రద్దు చేసి, ప్రజలపై పడే భారాన్ని తగ్గించిందని, ?4,497.89 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నల్లమోలు వెంకట శివ రామ ప్రసాద్, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ ఎంపీపి. వేగినేటి గోపాల కృష్ణ మూర్తి. మాజీ జెడ్ పిటిసి కాకాని శ్రీనివాసరరావు. పాల్గొన్నారు.

# ఉత్తమ మోటివేటర్ గా వెంగబాబు కు ఘన సత్కారం

**కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ మోటివేటర్ సర్టిఫైట్**



**నెల్లూరు జనవరి 07 (వార్తాప్రభ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ డొనేషన్ తరపున క్యాంపులు నిర్వహించేందుకు మోటివేషన్ చేసి యువతి యువకుల్లో చైతన్యం నింపి బ్లడ్ డొనేషన్ క్యాంపులు విస్తృతంగా నిర్వహించినందుకు నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు.ఆయన చేతుల మీదుగా నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కేంద్రం నందు బుధవారం ఉత్తమ మోటివేటర్ గా చేజర్ల మండలం తరపున కామంచి వెంగబాబు మరియు వారు సభ్యులను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మోటివేటర్ వెంగబాబు మాట్లాడుతూ చేజర్ల మండలంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించి యువతీ యువకులను చైతన్య పరచడంలో చాలా సంతోషం ఆనందం కలుగుతుందని వ్యక్తం చేశారు.చిత్తలూరు గ్రామానికి చెందిన కామంచి వెంగబాబు అహర్నిశలు కష్టపడినందుకు మంచి గుర్తింపు లభించడం చాలా ఆనందంగా ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి రంగుల మహోత్సవం విజయవంతం

**సహకరించిన భక్తులకు అధికారులకు నాయకులకు ధన్యవాదాలు.- దేవస్థాన చైర్మన్ రమేష్**



**పెనుగంచిప్రోలు, జనవరి 7( వార్త ప్రభ)** .శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానముఆధ్వర్యంలోశ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం విజయవంతంగా పూర్తి చెయ్యడానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు శ్రీ రామ్ రాజ గోపాల్ (తాతయ్య) కి వివిధ శాఖల ప్రభుత్వఅధికారులకు ,ఉద్యోగులకు ముఖ్యంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా నిర్వీరామంగా పనిచేసిన పోలీస్ శాఖ వారికి, దేవాదాయ ధర్మదాయ శాఖ వారికి మరియు దేవాలయ సిబ్బందికి, గ్రామప్రజలకు, వివిధ గ్రామాల ప్రజలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న గ్రామ పెద్దలకు, 11 ఎద్దుల బండ్ల యజమానులకు, దేవత విగ్రహాలు మోసిన రజకులకు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అమ్మవారిదీక్షస్వాములకు, భక్తులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి మా ఉత్సవ కమిటీ సభ్యుల తరుపున ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రతి ఒక్కరికిఉత్సవ కమిటీ చైర్మన్.చుంచు రమేష్ ధన్యవాదాలు తెలిపారు

# ట్రాలీ ఢీకొని ఒకరి మృతి



**ఇబ్రహీంపట్నం, జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ ఇస్లాం పేటకు చెందిన మన్సూరుల్లా బేగ్ (51) తన కుమారుడిని కేతనకొండలోని ఓ కళాశాలలో దింపి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా జూపూడి వద్ద ట్రాలీ ఢీకొంది. బేగ్ హెల్మెట్ ధరించినప్పటికీ క్లిప్ పెట్టకపోవడంతో ఊడి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో బేగ్ తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ కాళెమ్మ - సత్యమ్మ - మారెమ్మ అమ్మవార్ల జాతర



**ఇబ్రహీంపట్నం,జనవరి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని దొనబండ గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ కాళెమ్మ ఉ సత్యమ్మ ఉ మారెమ్మ అమ్మవార్ల (మూడు గుడుల జాతర) మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, పూజలు, హోమాలు నిర్వహించగా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శనాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి, గ్రామ సంక్షమం కోసం అమ్మవారి ఆశీస్సులు కోరుతూ భక్తులతో మమేకమయ్యారు. గ్రామీణ సంప్రదాయాలు, దేవాలయాల పరిరక్షణతో పాటు ప్రజల ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని దేవినేని ఉమా పేర్కొన్నారు. ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం అమ్మవార్లను కోరినట్లు తెలిపారు.మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక జాతర మహోత్సవం నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామం సందడిగా మారింది.

# పి ఎస్ సీ ఎమ్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ద్వారా స్పోర్ట్స్ అండ్ టెక్నికల్

**ఇంటర్ కాలేజియేట్ ఫెస్ట్ యొక్క గ్రాండ్ ప్రారంభోత్సవం.**





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలోని పి ఎస్ సీ ఎమ్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి స్పోర్ట్స్ అండ్ టెక్నికల్ ఫెస్ట్ వార్తలు.వైబ్రాన్స్-2026-ఇంటర్ కాలేజియేట్ ఫెస్ట్ (యునైట్, క్రియేట్ అండ్ సెలబ్రేట్): ఈ ప్రధానకార్యక్రమాన్ని జనవరి 7 మరియు 8 తేదీలలో విజయవాడలోని పి ఎస్ సి ఎమ్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ సహ-హెరీస్ట్ చేసింది. 3,00,000 రూపాయల ధరతో, కళాశాల యాజమాన్యంస్పోర్ట్స్ ఫెస్టు ప్రారంభించింది. ముఖ్య అతిథులు సైన్స్ సిటీ ఆంధ్రప్రదేశ్సీ ఈ ఓ కేశినేని వెకటేశ్వర్లు మరియు సీ ఈ ఓ మరియు ప్లేస్పోట్స్ వ్యవస్థాపకుడు కార్తీక్ వోలేటితోరేపు టెక్నికల్ ఫెస్ట్ ఇది చెస్, క్యారమ్స్, వాలీబాల్ మరియు త్రోబాల్ వంటి క్రీడలలో ఉన్నతస్థాయి పోటీలను కలిగి ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్ మరియు చుట్టుపక్కల ఉన్న అథ్లెట్లను ఒకచోటచేర్చింది.ఈ కార్యక్రమాలు ఆరోగ్యకరమైన పోటీ ద్వారా క్రీడా స్ఫూర్తి, జట్టుకృషి మరియు సమగ్రవిద్యార్థుల అభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొన్ని నివేదికలు ఐ ఐ టీ తిరుపతి వంటి ప్రదేశాలలో అద్భుతమైన సౌకర్యాలను హైలైట్ చేయగా, మరికొన్ని గుజరాత్విశ్వవిద్యాలయ టెన్నిస్ టోర్నమెంట్లో కోర్టుల పరిస్థితి వంటి సమస్యలను గుర్తించాయి. ఈకార్యక్రమాలు విద్యా సంస్థలు పాఠ్యేతర కార్యకలాపాలపై ఇచ్చే ప్రాధాన్యతను, విద్యావేత్తలతోపాటు సమగ్ర విద్యార్థుల అభివృద్ధి, క్రీడా స్ఫూర్తి మరియు సాంకేతిక నైపుణ్యాలనుప్రోత్సహించడాన్ని నొక్కి చెబుతున్నాయి. 25 కళాశాలలు ఆన్లైన్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్లద్వారా వాలీబాల్లో పాల్గొన్నాయి, 12 త్రోబాల్ కోసం, 24 కబడ్డీ కళాశాలలు, చెస్ కోసం 35రిజిస్ట్రేషన్లు క్యారమ్స్ కోసం దాదాపు 60 రిజిస్ట్రేషన్లు పాల్గొన్న కళాశాలల జాబితా ఎన్ ఆర్ ఐ ఇంజనీరింగ్ కళాశాల, విజయవాడ,ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ కళాశాల, కే ఎస్ ఆర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలమరియు కే కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరు, ఎమ్ వి ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, విజయవాడ.ఆంధ్రా లయోలా కాలేజ్ పి బిసిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్: శ్రీ దుర్గా మల్లీశ్వరిసిద్ధార్థ మహిళా కళాశాల,వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజ్ , ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ: డి ఐ ఈ టీ నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ( కే ఎల్ సీ ఈ) ఎన్ ఐ ఎమ్ ఆర్ ఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ,టెక్నాలజీ (పి ఎస్ సి ఎమ్ ఆర్ ) దేవినేని వెంకట రమణ మరియు డాక్టర్ హిమ శేఖర్ ఎమ్ ఐ సీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లింగాయస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ సెమినార్ని కళాశాల సెక్రటరీ అమర్ సుధీర్ , కోశాధికారి కాజ రాఘవయ్య , జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్తో కలిసి విభాగాధిపతి

# తూరంగిలో గ్రామ ఆరోగ్య కేంద్రాలకు ఎమ్మెల్యే పంతం నానాజీ శంకుస్థాపన..

**సూర్య నగరలో స్వాగతం పలికిన ....పితాని**



**కాకినాడ రూరల్, జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య విప్లవానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, గ్రామీణ ప్రజల చెంతకే వైద్య సదుపాయాలను తీసుకెళ్లేందుకు భారీగా నిధులను కేటాయిస్తోందని ఆయన కొనియాడారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని సూర్య నగర్ సచివాలయం పరిధిలో, గోపికృష్ణ కాలనీ మరియు బుల్లబ్బాయి రెడ్డి నగర్లలో నూతన గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే పంతం నానాజీభూమిపూజ చేయడం జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో కేంద్రానికి రూ. 36 లక్షల చొప్పున వెచ్చించి ఈ భవనాలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తే స్థానికులకు తక్షణ వైద్య సాయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తూ రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం సూర్య నగర్ సచివాలయంలో రైతులకు రాజముద్రతో కూడిన 391 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా, వారి భూములకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతులకు పారదర్శకంగా భూ హక్కులు కల్పించడం ఆనందదాయకమని, ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తూరంగి ప్రత్యేక అధికారి ఎమ్మెస్సార్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఎస్ నాగఫణి బాబు,గ్రేడ్ 5 కార్యదర్శులు రణదేవ్, తేజస్వి, సుష్మ ,షేక్ రిజ్వి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరబాబు, వసంత లక్ష్మి, రోజా, దేవి,రి సర్వే డిటీ కాకర్ల సురేష్, ఆర్ఐ మేడిశెట్టి భవాని, వీఆర్వో కే .శ్రీనివాస్,డీ ఈ బి. సత్య శ్రీనివాస్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, డాక్టర్ వసుంధర దేవి, ఏ ఎన్ ఎం డీ. మేరీ రత్నం, ఎం ఎల్ హెచ్ పి. ఐ పావని,జనసేన మాజీ ఎంపీటీసీలు పితాని వెంకట రాము, వాసంశెట్టి త్రిమూర్తులు, జనసేన గ్రామ కమిటీ ప్రెసిడెంట్ పితాని తేజ, తెలుగుదేశం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జక్కి అప్పన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**తూరంగిలో నులుకుర్తితో కలిసి గ్రామ ఆరోగ్య కేంద్రాలకు ఎమ్మెల్యే పంతం నానాజీ శంకుస్థాపన**

**రైతు ముంగిట రాజముద్ర పాస్ పుస్తకాలు**



**కాకినాడ రూరల్, జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య విప్లవానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, గ్రామీణ ప్రజల చెంతకే వైద్య సదుపాయాలను తీసుకెళ్లేందుకు భారీగా నిధులను కేటాయిస్తోందని ఆయన కొనియాడారు.కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని సూర్య నగర్ సచివాలయం పరిధిలో, గోపి కృష్ణ కాలనీ, బుల్లబ్బాయి రెడ్డి నగర్లలో నూతన గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే పంతం నానాజీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావుతో కలిసి భూమిపూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో కేంద్రానికి రూ. 36 లక్షల చొప్పున వెచ్చించి ఈ భవనాలను నిర్మించనున్నారు. అచ్యుత లక్ష్మి లే అవుట్ లో కామన్ సైట్ వివాదస్పదంగా ఉన్న కారణంగా దాన్ని తాత్కలింగా నిలుపుదల చేసి సర్వే అనంతరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తే స్థానికులకు తక్షణ వైద్య సాయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తూ రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం సూర్య నగర్ సచివాలయంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా, వారి భూములకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతులకు పారదర్శకంగా భూ హక్కులు కల్పించడం ఆనందదాయకమని, ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కాకినాడ రూరల్ కో- కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి), ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ యాసలపు కన్నబాబు, బొబ్బిలి గోవిందు, జక్కి అప్పారావు (అప్పన్న), ప్రసాద్ శర్మ, పితాని తేజ, ఆకుల మణికుమార్,రాయుడు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్కంఠంగా సాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**ఇబ్రహీంపట్నం, జనవరి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న లక్ష్యంతో పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద జరుగుతున్న కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. రెండో రోజు జరిగిన పోటీలలో వివిధ జట్లు పోటీపడి సెమీఫైనల్ కు అర్హత సాధించాయి. లీగ్ దశలో జరిగిన పోటీలలో విజయనగరం,బాపట్ల జట్ల మధ్య జరిగిన పోటీలో విజయనగరం విజయం సాధించింది. ఏ1 ఇబ్రహీంపట్నం విశాఖపట్నం మధ్య జరిగిన పోటీలో 4 పాయింట్లు ఇబ్రహీంపట్నం విజయం సాధించింది. బాపట్ల కాకినాడ మధ్య జరిగిన పోటీలో కాకినాడ జట్టు విజయం సాధించింది. విశాఖపట్నం పల్నాడు మధ్య జరిగి పోటీలలో విశాఖపట్నం విజయం సాధించింది. వెస్ట్ ఇబ్రహీంపట్నం- పశ్చిమగోదావరి మధ్య జరిగిన పోటీలో 24 పాయింట్లతో ఇబ్రహీంపట్నం విజయకేతనం ఎగురవేసింది. విజయనగరం తూర్పుగోదావరి మధ్య జరిగిన పోటీలో 18 పాయింట్లతో విజయనగరం విజయం సాధించింది. రేపు జరిగే సెమీ ఫైనల్ మ్యాచ్ లకు ఏ1 ఇబ్రహీంపట్నం, కాకినాడ, విశాఖపట్నం విజయనగరం జట్టు అర్హత సాధించాయి. యువతను ఆకట్టుకునేలా పోటీలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రావి ఫణి నిర్వహిస్తున్నారు.

# గోపికా గీతం (తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**ఇరవై మూడవ పాశురం:**



మారిమలై ముళైంజిల్ మన్ని క్కిడందుఱంగుం,
శీరియ శింగమఱివుట్రు త్తీవిళిత్తు,
వేరి మయిర్పొంగ వెప్పాడుం పేరందూదఱి,
మూరి నిమిరందు ముళంగి ప్పుఱప్పట్టు,
పోదరుమా పోలే నీ పూవైప్పూవణ్ణా,
ఉన్కోయిల్ నిన్ఱు ఇంగనే పోందరుళి,
కోప్పుడైయ శీరియ శింగాశనత్తిరుందు,
యాం వంద కారియమారాయ్?ఒదరుళేలోరెంబావాయ్ ?

**భావ వివరణ:**వర్షకాలమంతా ఒక పెద్ద కొండ గుహలో, తన జోడికి కూడా దూరంగా ఒంటరిగా, గంభీరంగా నిదురించిన ఒక సింహం... ఒక్కసారిగా మేల్కొని, తన తీక్షణమైన నేత్రాల నుండి నిప్పుకణికల వంటి చూపులను ప్రసరిస్తూ, తన శరీరాన్ని దులుపుకుని, కేసరాలను (జూలును) విదిలించి, సోమరితనం వదిలేలా ఒళ్ళు విరుచుకొని, దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ గుహ నుండి బయటకు వచ్చిన రాజఠీవిలా...ఓ అతసీ పుష్ప సంకాశా! నీలమేఘ శ్యాముడా! మా కోసం వర్షించే కారుమబ్బు వంటి ఓ యాదవ మేఘులా!

నీవు కూడా ఆ సింహ పరాక్రమంతో, యశోదమ్మ ఒడి అనే ఆ గుహ నుండి, నీ శయన మందిరము నుండి కదలి రావా ప్రభూ! నడచి వచ్చి, ఆశ్చర్యకరమైన, శ్రేష్ఠమైన నీ దివ్య సింహాసనాన్ని అధిష్టించి, మేము వచ్చిన కార్యమేమిటో, మా కోరికలేమిటో సావధానంగా విచారించి, మమ్ము కరుణించవయ్యా!

మేము నీ ప్రియమైన గొల్లభామలమై, సర్వస్వం వదిలి నీ ఆశ్రయాన్ని కోరుతూ వచ్చాము. నీ దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి, మా ప్రణయాన్ని, భక్తిని నీ పాదాల చెంత అర్పించడమే మా కర్తవ్యం. కావున, మా మనవిని ఆలకించి, మమ్మల్ని అనుగ్రహించు.

**పరమార్థం (సందేశం):**ఈ పాశురం భగవంతుని పరాక్రమాన్ని మరియు 'సౌలభ్యాన్ని' ఏకకాలంలో దర్శింపజేస్తుంది.రాజసం మరియు రక్షణ: అడవికి రాజు సింహం, యాదవులకు రాజు శ్రీకృష్ణుడు. సింహం నిద్రలేచినప్పుడు ఎంతటి తేజస్సుతో ఉంటుందో, భక్తుల కష్టాలు తీర్చడానికి శ్రీకృష్ణుడు అంతటి గంభీరంతో కదలాలని గొల్లభామలు కోరుకుంటున్నారు.

**సింహాసనాధిష్ఠానం:** భగవంతుడు సింహాసనంపై కూర్చున్నప్పుడే 'రాజ దర్బారు' జరుగుతుంది. అప్పుడే ప్రజల (భక్తుల) విన్నపాలను విచారించడానికి అవకాశం ఉంటుంది. అందుకే గొల్లభామలు "నీవు సింహాసనం ఎక్కి, మా కష్టాలు అడుగు" అని వేడుకుంటున్నారు.

**శరణాగతి:** తమ అర్హతలను పక్కన పెట్టి, కేవలం భగవంతుని కృపనే నమ్ముకుని రావడం ఇందులోని అంతరార్థం.

**భక్తుల విన్నపం:** "ఓ గోపాలకృష్ణా! నీవు సింహాసనాసీనుడవై, నీ చల్లని చూపులతో మా వైపు చూసి, మా మనసులోని కోరికను మన్నించి, మాకు కైంకర్యాన్ని (సేవను) ప్రసాదించు."

**ఆండాళ్ తిరువడిగళే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# సేవకు స్ఫూర్తి లయనిజం

**మాజీ గవర్నర్ వీరమాచనేని రామబ్రహ్మం.**




**హనుమాన్ జంక్షన్, జనవరి 7(వార్తాప్రభ)**సామాజిక అవసరాలను గుర్తించి అనుగుణంగా సేవలందించడంలో స్ఫూర్తి లయనిజమని మాజీ గవర్నర్ వీరమాచనేని రాంబ్రహ్మం అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాలను అందజేశారు. రామ బ్రహ్మంగారి సతీమణి సుశీల జ్ఞాపకార్థం ఆదిత్య బధిరుల పాఠశాలకు, ఆశాజ్యోతి దివ్యాంగ విద్యాలయానికి, పొనుకుమాడు ఎంపీపీ స్కూల్ అభివృద్ధికి రూ.15వేలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ నాయకుడు మేడికొండ బుచ్చిబాపయ్య, కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, లయన్స్ జిల్లా కార్యవర్గ సభ్యుడు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, నండూరి శర్మ, చలసాని వెంకటేశ్వరరావు, వీరమాచినేని నాగయ్య, ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు స్వామి, ఆదిత్య ప్రిన్సిపల్ ఆకుల వెంకటరమణ, పొనుకుమాడు హెచ్ఎం విజయానంద్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతంతో క్రమశిక్షణా జీవితం...



**గుడ్లవల్లేరు:జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీవితాన్ని క్రమశిక్షణగా సాగించేందుకు హిందూ మతం ఎంతగానో ఉపయుక్తమవుతుందని గుడివాడ డివిజన్ అర్చక సంఘాధ్యక్షుడు డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ తెలిపారు. గుడ్లవల్లేరు శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో హిందూ బంధువులకు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆ దేవస్థాన వంశపారంపర్య చైర్మన్ వల్లభనేని సీతారాం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తాం.. ఎమ్మెల్యే రాము

● రూ॥ 1.20 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** కులమత వర్గాలకు అతీతంగా ప్రజలందరి సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వంలో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రూ॥ 1.20 కోట్ల నాబార్డు నిధులతో.. గుడివాడ మం॥ బిళ్ళపాడు గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన ప్రతి చోట రోడ్లు వేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం వ్యక్తిగతంగా పర్యటిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ క్రమంలో గత అనేక సంవత్సరాలుగా పురపాలక సంఘానికి, పంచాయతీకు కాకుండా పోయిన మందపాడు న్యూ కాలనీను ప్రజల సౌకర్యార్థం బిళ్ళపాడు పంచాయతీలో కలుపుతున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గోరిపర్తి సుబ్బారావు, రేమల్లి రజనీకాంత్, బి వై విష్ణు ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ అనంతలక్ష్మి ప్రాజెక్టు డి.ఈ.ఈ. మోసెస్, ఏ.ఈ. పూజిత్ ఫణి వెంకట్, బిల్లపాడు గ్రామ నాయకులు కర్రే వెంకటగిరి, నిమ్మగడ్డ నాగ శాస్త్రి, వీర నాంచారయ్య, రామస్వామి శాస్త్రి, రాంపండు, గొర్రెపత్తి నాగేశ్వరరావు, మెండు రమేష్, తాళ్లూరి డాల్ఫిన్, మరీదు విజేంద్ర, వేములపల్లి భవాని, కల్లేపల్లి నాగరాజు, అశోక్, నాంచారమ్మ, పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన

**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక ఉపద్రష్ట వారి సత్రంలో శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ మరియు ఉపద్రష్ట ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం శ్రీ త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. తొలుత ఉదయం 7 గంటలకు సంగీత విద్వాంసులు పోపూరి శ్యామసుందర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ ఉత్సవ సంప్రదాయ మరియు దివ్యనామ సంకీర్తనలను గానం చేసుకొంటూ సంప్రదాయబద్ధంగా ఉంఛ వృత్తి, పూజాకార్యక్రమం చేసిన అనంతరం కల్లూరి సత్యరామ ప్రసాద్ శ్రీత్యాగరాజస్వామి వారి రచనలపై చక్కటి ప్రసంగం చేశారు. తరువాత పెక్కుమంది సంగీత విద్వాంసులు, సంగీత కళాకారుల ఆధ్వర్యంలో పంచరత్న కృతుల గోష్ఠిగానం ఆద్యంతం వీనులవిందుగా జరిగింది. ఈ గోష్ఠిగానంలో పోపూరి శ్యామసుందర్, గజ్జల సతీష్ బాబు, రఘునాథ్, కుమారి శివరంజని, ప్రణతి, సముద్యత, షణ్ముఖప్రియ, నాగనంది, సుభద్ర, శ్యామల, విజయలక్ష్మి, మల్లేశ్వరమ్మ, బాలాకుమారి, వర్ధని, హేమలత తదితర సంగీత కళాకారులు పాల్గొని అద్భుతంగా గానం చేశారు. అనంతరం కళాకారులు పెక్కు త్యాగరాజ కీర్తనలను గానం చేశారు. అనేకమంది సంగీతాభిమానులు హాజరైన ఈ కార్యక్రమానికి వైలెన్‌పై పాలపర్తి



నాగేశ్వరరావు మరియు కూరపాటి సుబ్రహ్మణ్యరాజు, మృదంగంపై కందుల అనిల్‌కుమార్, సూర్య, వేణువుపై పోపూరి రేవాంష్ కుమార్, శాక్సోఫోన్‌పై తుమ్మిడి భద్రయ్య చక్కటి సహకారాన్ని అందించారు. చివరగా సంస్థ అధ్యక్షులు ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పెక్కుమంది సంగీత కళాకారులు, సంగీతాభిమానులు హాజరై జయప్రదం చేశారు.

# పొదుపు సంఘం.. చైతన్య పథం

● మెప్మా గుడివాడ వారీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహా 'జనసభ'లు ..







**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం గుడివాడ నాగవరప్పాడు 36వ వార్డు సచివాలయంలో అమరావతి మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు స్వర్ణభారతి పరపతి సంఘం లిమిటెడ్, మెప్మా తరపున మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం కె.ఈ.వి. బసవేశ్వర రావు, సి ఓ ఎస్‌కె బి బి జాన్, సి ఓ రవి కుమార్ గుడివాడ మహిళా పట్టణ సమైక్య అధ్యక్షురాలు వి ప్రతిమ, కార్యదర్శి వి అంజమ్మ, కోశాధికారి ఏ కుమారి 36వ వార్డు ఇన్చార్జిలు కె సత్య సతీష్, జి శ్రీలక్ష్మి, ఆర్ పి లు టి కుసుమ, ఎం కృష్ణవేణి కమిటీ సభ్యులు ఇరవై మంది తదితరులు పాల్గొన్నారు.

**-7, 8 వార్డు సచివాలయం లో..** ఝాన్సీ రాణి మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు చాచా నెహ్రూ పరపతి సంఘం లిమిటెడ్, మెప్మా తరపున మహాజనసభ జరిగినది. ఈ కార్యక్రమంలో సిఎంఎం కె.ఈ.వి. బసవేశ్వర రావు, సి ఓ ఎస్‌కె బి బి జాన్, సి ఓ రవి కుమార్ గుడివాడ మహిళా పట్టణ సమైక్య అధ్యక్షురాలు వి. ప్రతిమ, కార్యదర్శి వి. అంజమ్మ, కోశాధికారి ఏ కుమారి 7, 8వ వార్డుల ఇంచార్జులు ఏ పొందు, వి నాగరాజు సచివాలయం అడ్మిన్ ప్రభాకర్, ఆర్ పి లు ఎస్ మీనా వరలక్ష్మి ఎండి సాజిదునీసా కమిటీ సభ్యులు ఇరవై మంది తదితరులు పాల్గొన్నారు.

**32వ వార్డు పాటిమీద కమ్మవారి సత్రం లో..** శ్రీ దుర్గా మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు శ్రీ వైష్ణవి పరపతి సంఘం లిమిటెడ్, మెప్మా తరపున మహాజనసభ జరిగినది. ఈ కార్యక్రమంలో సిఎంఎం కె.ఈ.వి. బసవేశ్వర రావు, సి ఓ ఎస్‌కె బి బి జాన్, సి ఓ రవి కుమార్ గుడివాడ మహిళా పట్టణ సమైక్య అధ్యక్షురాలు వి ప్రతిమ, కార్యదర్శి ఏ అంజమ్మ, కోశాధికారి ఏ కుమారి 32 వ వార్డు ఇంచార్జ్ చందు శ్రీనివాసరావు, సచివాలయం అడ్మిన్ అడపా గణేష్, రోజా, ఆర్ పి లు పి పద్మిని, వై శుభ కమిటీ సభ్యులు ఇరవై మంది తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ 9వ వార్డు** నందు తిరుమల, తిరుమల -2 ఎస్ఐఎఫ్'ఎస్ మహాజనసభ జరిగినది. ఈ మహాజన సభకు పొగిరి రమణ, వేమూరు త్రినాథ్, సిఎంఎం బసవేశ్వరరావు, సిఓ రాజమోహన్, సిఓ బీబీ జాన్, టిఎల్ఎఫ్ ఓబి లు ఎస్ఐఎఫ్ ఆర్‌పి లు హాజరు కావడం జరిగింది.

**-20, 21 వార్డు** నందు గల ఉషోదయ ఎస్ఎల్ఎఫ్, అరుణోదయ ఎస్-ఎల్ఎఫ్, సూర్యోదయ ఎస్ఎల్ఎఫ్ మహాజన సభ జరిగింది. ఈ మహాజన సభకు కె. గోపాలకృష్ణ, కె. శ్రీనివాసరావు, భాస్కరరావు, వెంకటేశ్వర రావు, సిఎంఎం బసవేశ్వరరావు, సి ఓ వల్లి కృష్ణ కుమారి, సి ఓ బీబీ జాన్ గారు మరియు టిఎల్ఎఫ్ ఓబి లు ఎస్ఎల్ఎఫ్ ఆర్ పి లుహాజరు కావడం జరిగింది.

# జిల్లా భాజపా ఉపాధ్యక్షులు గీసాల కు బీసీ నాయకులు అభినందనలు



**కాకినాడ రూరల్,జనవరి 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ స్థానిక గంగానపల్లి గ్రామానికి చెందిన గీసాల శ్రీనివాసరావు కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బిసి నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.జగీసాల గతంలో వైకాపా పార్టీలో విశేష సేవలు అందించారు. గత ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షమ పాలనకు పీఎం మోడీ పరిపాలనకు ఆకర్షితులై గ్రామ శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీలో చేరారు. గీసాల బిజెపిలో పనితీరును గమనించిన రాష్ట్ర భాజాపా అధ్యక్షులు బిజెపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి సిఫార్సు చేయగా జిల్లా అధ్యక్షుడు గీసాలను ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా గీసాల మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. గీసాల శ్రీనివాసరావు కి గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు మన బీసీ నాయకులు అధిక సంఖ్యలో వారి కార్యాలయంలో నందు స్వీట్లు తినిపించి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల నాయకులు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అలయన్స్ డాక్టర్ కొమ్మన తాతారావు మాట్లాడుతూ శ్రీనివాస రావు గ్రామంలో చేసిన సేవలు గుర్తిస్తూ శ్రీ ఫౌండేషన్ నేషనల్ అవార్డు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు శ్రీ ఫౌండేషన్ సర్వో నీడ్స్ వారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండ వినాయక ,కాదా సాయి శివరామకృష్ణమూర్తి, కర్రి శివరామకృష్ణ పింకీ శివప్రసాద్ ,దొడ్ల అప్పలరాజు ,నైనాపు శివకుమార్ కలసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వామి వివేకానంద మాసోత్సవాలు



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో స్వామి వివేకానంద మాసోత్సవాలు సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ (బివిపి) గుడివాడ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మాసోత్సవాలు అట్టహసంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన అమరావతి ప్రాంత్ అడ్వైసర్, సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ చోడవరపు విజయ కుమార్ ప్రసంగిస్తూ స్వామి వివేకానంద భారతదేశపు భవిష్యత్తును ముందుగానే అంచనా వేసిన వ్యక్తి అని.. మన భారతదేశం విశ్వగురు స్థానం అధిరోహించడానికి అతి సమీపములో ఉన్నదని పేర్కొన్నారు. బివిపి గుడివాడ శాఖ రీజినల్ జాయింట్ కన్వీనర్ రూప్ చంద్ జైన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. ప్రాజెక్ట్ కన్వీనర్ చందన శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశం యొక్క గొప్పతనాన్ని విదేశీయులకు కూడా చాటిచెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బివిపి గుడివాడ ప్రెసిడెంట్ కుమారి తిరుమలశెట్టి హారిక, వైస్ ప్రెసిడెంట్ స్వామి రామమోహన రావు మరియు ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్ కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె ప్రసాద్, కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, అధ్యాపకులు మరియు విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్ సంక్రాంతి సంబరాలు..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్ చిన్నారులు బుధవారం సంక్రాంతి సంబరాలను అత్యంత ఉత్సాహబరితంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించినారు. ఈ వేడుకల్లో చిన్నారులు హరిదాసు, నారదులు, గంగిరెద్దు, శివుడు, పార్వతి, విష్ణుమూర్తి, గోదాదేవి వేషధారణలతో సాంప్రదాయ నృత్యాలు, మధుర గీతాలు, ఆకట్టుకునే నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యముగా భోగి మంటలతో భోగిపండుగ ప్రాముఖ్యత, పాత అలవాట్లు విడిచిపెట్టి మంచి ఆలోచనలను అలవరచుకోవాలనీ తమ నాటిక ద్వారా చక్కగా వివరించారు. చిన్న వయస్సులోనే మన సంస్కృతి -సాంప్రదాయాలపై అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ విశేషంగా ఆకర్షించింది. అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభివందనలు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం

● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ● ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ తో కలసి గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే





**జి.కొండూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ తో కలసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం జి.కొండూరు మండలంలోని కుంటముక్కల గ్రామ శివారు డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాన్ని బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేద బాలికలు చదువుకునే ఈ గురుకులం లో సరైన మౌలిక వసతులు లేవన్నారు. ఇటీవల ఆకస్మిక తనిఖీల లో ఈ విషయం గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇక్కడి బాలికలు ఎంతో ప్రతిభను ప్రదర్శిస్తూ పట్టుదలతో బాగా చదువుకుంటున్నారని వారికి మెరుగైన సౌకర్యాలు, సరైన వసతులు కల్పిస్తే వారు మరింత ప్రతిభావంతంగా రాణించే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. గురుకులం అభివృద్ధికి రూ.4 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. డార్మిటరీ, టాయిలెట్స్ సౌకర్యం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా విద్యార్థిను లకు ఇప్పటికే క్రీడా సామాగ్రిని అందజేశామన్నా రు. పాఠశాల మైదానం కూడా చదును చేసి పిల్లలు ఆడుకోవడానికి అనువుగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రొఫేసర్ల సమస్య పరిష్కారం మంత్రివర్యులు కొలుసు పార్థసారధి

● మంత్రి హామీతో దీక్ష విరమణ చేసిన ప్రొఫేసర్లు



**నూజివీడు/ఏలూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** గత కొన్ని రోజులుగా నూజివీడు ట్రిబుల్ ఐటి సిబ్బంది ప్రొఫేసర్లు తమ వేతనాలు, ఉద్యోగ భద్రత మరియు ఇతర సమస్యల పరిస్కారం కోసరం సుమారు.30మంది దీక్ష చేపట్టి తమ నిరసన చేస్తున్న సంగతి తెలుసుకొని. రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి సిబ్బందితో వర్చువల్లో మాట్లాడి ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో మీ సమస్యలకు పరిస్కార మార్గం చూపుతానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించిన సిబ్బంది. వీరి డిమాండ్స్ లో ముఖ్యంగా జీతం సకాలంలో ఇవ్వమని, జీతాలు పెంచమని,ఉద్యోగాలు పర్మెంట్ చేయమని మరియు ఇతర సమస్యలు మంత్రివర్యుల దృష్టికి తీసుకొని రాగా మంత్రి ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో సమస్యలకు పరిస్కార మార్గం చూస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమణ చేసి సిబ్బంది తమ కృతజ్ఞతను తెలిపారు.

# నేత్రదానం చేద్దాం.. కలకాలం జీవిద్దాం

-వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో 6వ జత నేత్రాల సేకరణ..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో బోసు బొమ్మ దగ్గర నివాసముంటున్న విస్సం శెట్టి వెంకటరమణ (59 సం॥) గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులు భర్త హరినాథ్ బాబు అల్లుళ్ళు కూతుర్లు శివరామారావు శిరీష నాగేశ్వరరావు లలిత అనుమతితో నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా నేత్రదాను ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు మాట్లాడుతూ మనిషి మరణానంతరం భగవంతుడు ఇచ్చిన ఏకైక వారం ఐ కార్నియా దానిని మనం డొనేట్ చేయటం వలన మరో ఇరువురికి చూపును ఇవ్వగలవని పేర్కొన్నారు ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రజలందరూ అవగాహనతో తమ మరణానంతరం నేత్రదానం చేయవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ డిస్టిక్ కోఆర్డినేటర్ శేగు బబిత మరి ఒక డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు క్లబ్ సభ్యులు బచ్చు ఉమామహేశ్వర కంతేటి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజు మోహన్ కు నివాళి



**అమలాపురం,జనవరి 7 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన అమలాపురం నియోజకవర్గ సివిఆర్ రిపోర్టర్ పరమట భీమా మహేష్ తండ్రి పరమట రాజ మోహన్ రావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయమై ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు సీనియర్ పాత్రికేయులు మండేలా బాబీ కోనసీమ కేర్ అధినేత డాక్టర్ కారెం రవితేజ,ఇందుగుల ఆనంద్,పేరూరు సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్,వన్నె చింతలపూడి మాజీ సర్పంచ్ లు పాలాటి బాలయోగి, పరమట మోహన్ కుమార్,తాండవపల్లి మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు వీసికే పార్టీ నాయకులు బొంతు రమణ మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు,బుద్ధ రాజు, మెండు డేవిడ్ అంబేద్కర్, బీఎస్పీ పార్టీ నాయకులు వడ్డీ వీరాస్వామి , ముత్తాబత్తులు రమణ, కైరం రాము, పాత్రికేయులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# రక్తదానంతో ప్రాణం నిలపండి

● ఏఎన్ యూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వి.దివ్య తేజోమూర్తి ● వీజే డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**మంగళగిరి,జనవరి 7 (వార్తాప్రభ) :** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వి.దివ్య తేజోమూర్తి కోరారు. గణపతి నగర్ లో గల వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, కళాశాల రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో రెయిన్ బో బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో బుధవారం కళాశాలలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య దివ్య తేజోమూర్తి మాట్లాడుతూ విద్యతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం మంచి లక్షణమని, రక్తదానం చేయడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. వీజే జూనియర్, డిగ్రీ కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని, సేవాదృక్పథన్ని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని కోరారు. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. డిస్ట్రిక్ట్- చైర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ PDG అన్నే రత్న ప్రభాకర్ మాట్లాడుతూ... రక్తదానాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలన్నారు. మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ ప్రమాద ఘటనల్లో బాధితులకు సకాలంలో రక్తం అందక అనేక మంది మరణిస్తున్నారని, రక్తదానం వల్ల ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని తెలియజేశారు. మంగళగిరి రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లినిరంజన్ గుప్తా మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే మరో మనిషికి ప్రాణం పోయడమేనని, మనిషి ప్రాణాలు ఎంతో విలువైనవని అన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రెయిన్ బో బ్లడ్ బ్యాంకు వ్యవస్థాపకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కుల,మత ధన, పేద తేడాలు లేకుండా మనిషిని రక్తం కాపాడుతుందనే విషయాన్ని, అలాగే రక్తదానం చేసే వారి ఆరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావం ఉండదనే విషయాలను యువతలో విరివిగా ప్రచారం జరిగేలా కళాశాలలు అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు శిఖా శంకర్, సురేష్ బాబు, అధ్యాపకులు పాల్గొని రక్తదానాన్ని చేసేందుకు ముందుకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులను అతిథులు అభినందించారు. మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు అతిధులు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులతో పాటు విద్యార్థిని సూర్య శ్రీ రక్తదానం చేయటం విశేషం. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అతిథులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శిఖా శంకర్ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



బుధవారం గుడివాడ సెషన్స్ కోర్ట్ నందు ఇచ్చిన తీర్పు.. గత 2022వ సంవత్సరంలో గుడివాడ రూరల్ మండలం, రామనపూడి గ్రామం, సచివాలయంలో జనసేన పార్టీ తరుపున ప్రజా సమస్యలు పైన వినతిపత్రం ఇవ్వటానికి వెళ్ళినప్పుడు అంబేద్కర్ ఫోటో పక్కన పడివేసిన అధికారులను ప్రశ్నించిన విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం స్థానిక వైసీపీ నాయకులు అక్రమంగా గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఇంటూరి గజేంద్ర, బట్టు రవి కిరణ్‌ల పైన కేసు నమోదు చేసారు. ఈరోజు ఆ కేసును న్యాయమూర్తి అది అక్రమ కేసు అని, సదరు కేసులో న్యాయం లేదు అని కొట్టి వేశారు -జనసేన పార్టీ, గుడివాడ నియోజకవర్గం..

**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :**

# జి.కొండూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**జి.కొండూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. కొత్తూరు రోడ్డులో గ్రామ సచివాలయం-2 పక్కన15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షల తో హెల్త్ సెంటర్ నిర్మాణానికి మరో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మినీ గోకులం షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెపండుగ 2.0 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములకొండ లక్ష్మ తిరుపతమ్మ,గ్రామ సర్పంచ్ మండల అరుణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్, మైలవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పటాపంచల నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు, పజ్జూరు రవికుమార్, అ౦ం సురేష్,పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), జి కొండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు, నీటి సంఘం ప్రెసిడెంట్ బాధినేని సీతారామరాజు, బూరుసు శివ, వెల్లటూరు టీడీపీ యువ నాయకులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతలో జిల్లాను నెం.1గా నిలుపుదాం..

● సమష్టి కృషితో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేద్దాం ● ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలి ● చిన్నచిన్న జాగ్రత్తలే మన కుటుంబాలను నిలబెడతాయి ● ఆచరిస్తే అభినందిస్తాం.. ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదు ● శాక్ష్మయ దృక్పథంతో ట్రాఫిక్ ప్రణాళిక అమలు ● రహదారి భద్రత మాసోత్సవాల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** ప్రయాణ సమయంలో తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తలే కుటుంబాలను సురక్షితంగా నిలబెడతాయని.. సమష్టి కృషితో రహదారి భద్రతలో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1గా నిలుపుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎంజీ రోడ్డు, ఈట్‌స్ట్రీట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. డీసీపీ షేక్ షరీన్ బేగం, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తదితరులతో పాటు రవాణా, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి రహదారి భద్రత వాక్‌థాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రహదారులు భద్రంగా ఉంటే మన ఊరు భద్రం, మన రాష్ట్రం భద్రం, మన దేశం భద్రమని.. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా రహదారి ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ప్రధానమంత్రి ప్రతి ప్రాంతంలోనూ రహదారుల భద్రతకు దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ సెన్స్, సివిక్ సెన్స్.. ముఖ్యమని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అధిక వేగాన్ని నివారించడం వంటి జాగ్రత్తలు కుటుంబాలకు భద్రత కల్పిస్తాయని చెప్పారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా సహకరించిన వారికి అభినందనలు తెలియజేస్తామని, ఇదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన ఊరుకునేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రవాణాశాఖ, పోలీసు శాఖ.. వివిధ భాగస్వామ్య పల భాగస్వామ్యంతో తీసుకున్న చర్యలు వల్ల 2024తో పోల్చితే 2025లో 80 వరకు మరణాలను తగ్గించగలిగామని.. ఇదే స్ఫూర్తితో ముందడుగు వేసి ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పాల్గొని జిల్లాను రహదారి భద్రతలో ఆదర్శంగా నిలుపుదామని, శాక్ష్మయ దృక్పథంతో ట్రాఫిక్ ప్రణాళికలను అమలుచేసేందుకు తీసుకుంటున్న చర్యల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**డీసీపీ షేక్ షరీన్ బేగం మాట్లాడుతూ..** రహదారి భద్రతకు సంబంధించి జిల్లాలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలతో పాటు మరణాలు కూడా తగ్గాయని పేర్కొన్నారు. మనకోసం మనం పెట్టుకున్న నిబంధనలను మనమే పాటించకుంటే ఎలా? అని ప్రశ్నించారు. ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. బండి నుంచి హెల్మెట్‌ను వేరుచేయకుండా సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకోవాలన్నారు. బాధ్యతాయుత వాహన డ్రైవింగ్ కుటుంబాలను కష్టాల్లోకి నెట్టకుండా కాపాడుతుందని పేర్కొన్నారు. ట్రిపుల్ రైడింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం నుంచి కూడా జిల్లా రవాణా శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాలు జరుగుతుండటం అభినందనీయమన్నారు. ఆర్‌టీసీ డ్రైవర్ల తరహాలోనే మిగిలిన వారు కూడా బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ఓ మంచి అలవాటుగా మార్చుకొని జిల్లాను రహదారి భద్రతలో ముందంజలో నిలుపుదామన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం చేపట్టే కార్యక్రమాల్లో ఉద్యోగులు కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

**జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ మాట్లాడుతూ..** జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన ఎప్పటికప్పుడు రహదారి భద్రతపై సమావేశాలు జరుగుతున్నాయని.. వీటిలో తీసుకున్న నిర్ణయాలను సమన్వయ శాఖల భాగస్వామ్యంతో అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వామ్యం చేసుకుంటూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మాసోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, ఎ.వెంకటేశ్వరరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘ జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డా. కొల్లేటి రమేష్, సుదీప్త ఫౌండేషన్ నుంచి సీహెచ్ విమల, జిల్లా ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ రమేష్, పెద్దఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్టు, నగదు స్వాధీనం



**రౌతులపూడి,జనవరి 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలు మేరకు రౌతులపూడి మండలంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు పర్యవేక్షణలో జూదంపై ప్రత్యేక దాడి నిర్వహించారు. మండలంలోని గ్రామ శివారున కొండ ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 52 పేక ముక్కలతో పాటు రూ.5250ల నగదు స్వాధీన పరచుకున్నట్టు ఎస్సై తెలిపారు.జూదంలో పాల్గొన్న వారిపైన, నిర్వహించు వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు, రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు..

● చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి ● సంయుక్త బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలి ● గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలి ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చట్టాలపై గ్రామాలు మొదలు జిల్లాస్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాటుచేసిన గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించాలని, వీఆర్‌వో, తహశీల్దార్, ఆర్‌డీవోల సారథ్యం లోని కమిటీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎక్కడా కోడి పందేలు జరక్కుండా చూడాలన్నారు. కోడిపందేలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని.. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974లోని సెక్షన్-10, జంతు హింస నివారణ చట్టం-1960లోని సెక్షన్ 34 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జంతు సంక్షేమ సంఘాల సలహాలు సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఇదేవిధంగా ఈ నెల 14 నుంచి 31వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని.. ఈ సందర్భంగా జంతు సంక్షేమ సంస్థ లు, జంతు సంక్షేమ సంఘాలతో పాటు రెవెన్యూ, విద్య, పంచాయతీ రాజ్, మునిసిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. చర్చలు, ఇంటర్వ్యూలు, ర్యాలీలు వంటివాటితో పాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతిపాఠశాలలోనూ కైండ్‌నెస్ క్లబ్‌లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీపీవో పి.లావణ్యకుమారి, డీఈవో ఎల్.చంద్రకళ, జంతుసంక్షేమ సంస్థల ప్రతినిధులు రవికుమార్, వెంకటేశ్వర్లు, శ్రీపద్మ, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంతర యూనివర్సిటీ సౌత్ జోన్ హాకీ పోటీలకు టి జె పి ఎస్ కళాశాల విద్యార్థి ఎంపిక




**గుంటూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి ఎస్ కళాశాల లో బి కాం ( కంప్యూటర్ ) ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై ప్రభుదేవ్ రాజ్ ఈ నెల 13 వ తేది తమిళనాడు రాష్ట్రం సత్య భామ యూనివర్సిటీ లో జరగబోయే హాకి సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటున్నాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి పేర్కొన్నారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుణ్ణి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వి బ్రహ్మం, వైస్ ప్రిన్సిపాల్ భాను మురళి,వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవ రావు ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు శుభాకాంక్షలు చెప్పారు. మన కళాశాల నుండి ఎంపికై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హాకి జట్టులో సభ్యుడిగా ఉండటం ఎంతో సంతోషం గా ఉందని, మన జాతీయ క్రీడ హాకి పూర్వ వైభవం తీసువచ్చే విధంగా కష్టపడి ఆడతానని, నన్ను ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న నా తల్లి తండ్రులుకు, మా కళాశాల సెక్రటరీ కి, ప్రిన్సిపాల్ కి, వ్యాయామ అధ్యాపకులకు, నా కోచ్ కి హృదయపూర్వక ధన్యవాదములు చెప్పారు.

# కవులూరులో హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**జి.కొండూరు,జనవరి 7 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజక వర్గ వ్యాప్తంగా హెల్త్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.వైద్య సేవల ను ఉచితంగా గ్రామీణ ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు హెల్త్ సెంటర్లు ఉపయోగ పడతాయ న్నారు. ముందుగానే బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవడంతో వాటి ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధులను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మ తిరుపతమ్మ,గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు లంక నాగేశ్వరరావు,మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల గాంధీ,ఐడిసి డైరెక్టర్ అంక్యం ఇందిరా ప్రియదర్శిని, ఉయ్యూరు నరసింహారావు,డాక్టర్ ప్రసన్న రాణి, చెరుకూరి గంగాధరరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులు అంటూ వచ్చే ఫోన్ కాల్స్ కు భయపడకండి-సీఐ దాడి చంద్రశేఖర్

● స్థానిక రిసోనెన్స్ జూనియర్ కళాశాలలో డిజిటల్ అరెస్టులపై విద్యార్థులకు అవగాహన



**మైలవరం,జనవరి 7 (వార్తాప్రభ) :** డిజిటల్ అరెస్టులు అంటూ వచ్చే ఫోన్స్ కు భయపడవద్దని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక రిసోనెన్స్ జూనియర్ కళాశాలలో డిజిటల్ అరెస్టులపై మైలవరం ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యం లో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పోలీసులమని, సిబిఐ, ఈడి అధికారమంటూ పలు రకాలుగా ఫోన్ కాల్స్ లేదా వీడియో కాల్స్ ద్వారా ఆర్థిక నేరాలు, డ్రగ్స్, చోరీ కేసులు ఉన్నాయంటూ నకిలీ నోటీసులు పంపి, అరెస్టు చేస్తామంటూ బెదిరించి డబ్బులు వసూలు చేస్తుంటారని,అలాంటి కాల్స్ కు భయపడవద్దని అన్నారు.బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ వంటివి అడుగుతారని ఎట్టి పరిస్థితిలో సైబర్ నేరగాళ్లకు భయపడి వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు పంపే లింకులు తెరవకూడదని అన్నారు.అసలు డిజిటల్ అరెస్టులు అంటూ ఉండవన్నారు.ఒకవేళ ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే సైబర్ క్రైం పోర్టల్, లేదా 1930 నంబర్ కు, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ చంద్రశేఖర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సి ఈ ఓ గౌతమ్,ఏజిఎం గురుప్రసాద్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెడనలో మున్సిపల్ ఎన్నికల శంఖారావం పూరించిన టీడీపీ



**పెడన,జనవరి 7 (వార్తాప్రభ) :** రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య అన్నారు బుధవారం పెడన మున్సిపల్ వార్డు ఇంచార్జిలు ముఖ్య నేతలతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీ కౌన్సిల్ పెడన పట్టణంలో ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవటమే కాకుండా పారిశుధ్యం గాని,మంచినీటి సరఫరా లో పూర్తి వైఫల్యం చెందిందని,దిన్ని ఆయా వార్డులల్లో ప్రజలను చైతన్యపరిచి,గతంలో టీడీపీ మున్సిపల్ కౌన్సిల్ ఏ విధంగా పట్టణాన్ని అభివృద్ధి చేసింది అని అందరికీ వివరించాలని కోరారు అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజలకు వివరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరచటానికి ప్రభుత్వం వివిధ సంస్థలను కంపెనీలు ఏర్పాటుకు తీసుకున్న చొరవను తద్వారా ఇక్కడ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఎలా కలుగుతాయి అనే విషయాలు ప్రజలకు వివరించాలని అన్నారు అలాగే పట్టణంలోని అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకొని వాటి విషయంలో కూడా ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కూడా అందరికీ వివరించాలని కోరారు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ముఖ్య అతిథి గా పాల్గొన్న ఈ సమావేశంలో పూలబాబు కమ్మగంటి వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్ గఫార్ పరసా జితేంద్ర యర్రపోతు నాగేశ్వరావు వెలికట్ల ప్రసాద్ అనుముల పూర్ణచంద్రరావు తమ్మా భీమయ్య కూర్మ శివ,మట్టా నాని పులి రవి మేడక కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యం..

శాంతియుత ధోరణిలో ఉద్యమం ఉధృతం.



**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 7 (వార్తాప్రభ) :** దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా పోరుబాట కొనసాగిస్తున్నట్లు సహకార సంఘాల ఉద్యోగులు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపు మేరకు గత ఏడాది డిసెంబర్ 6 నుండి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేసిన సహకార ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రిలే దీక్షలు కొనసాగిస్తున్నారు.ఐఖ్యవేధిక పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా_డిసిసి బ్యాంకు శాఖల వద్ద శాంతియుతంగా రిలే దీక్షలు చేపట్టి జెఎసి కార్యాచరణను అమలు చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారు.ముందస్తు కార్యాచరణ మేరకు ప్రణాళికా బద్ధంగా శాంతియుత ధోరణిలో క్రమక్రమంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా జన్మభూమి బ్యూరో చీఫ్ గున్న శోభన్ బాబు



**కాకినాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా జన్మభూమి పేపర్ బ్యూరోచీఫ్ గున్న శోభన్ బాబు నియమితులయ్యారు. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఈ నియామకానికి సిఫార్స్ చేసింది. జర్నలిజం లో పనిచేస్తూ అందరితో సన్నిహితంగా అందరి ప్రేమాభిమానాలు పొందుతూ సుదీర్ఘంగా రిపోర్టర్ గా పనిచేశారు. గున్న శోభన్ బాబు నియామకంతో అక్రిడిటేషన్ల మంజూరు విషయంలో అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అని మంచి ఆలోచన ఉన్న వ్యక్తి గునిపే శోభన్ బాబు తమకు న్యాయం జరుగుతుందని కాకినాడ జిల్లాకు చెందిన జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తదితరులు గున్న శోభన్ బాబు కి శుభాకాంక్షలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188